




# అక్షర రేఖ

తెలుగు దినపత్రిక

Simultaneously Published from Adilabad

RNI NO. TELTEL /2012/44706

శనివారం 7 ఫిబ్రవరి 2026 | Akshara Rekha Telugu Daily | వెల : రూ.2/- | సంపుటి : 13 | సంపుటి : 313 | పేజీలు : 8




## అబూజ్‌మాడ్‌లో భారీ ఎన్‌కౌంటర్

- ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టుల హతం
- మృతుల్లో మావోయిస్టు అగ్రనేత, తెలంగాణ వాసి ప్రభాకర్
- సీ60 జవాన్ దీపక్ చిన్న మదావి మృతి
- మూడు ఏకే47 తుపాకుల స్వాధీనం

5



## బదులిచ్చే ధైర్యం ప్రధానికి లేదు

- పదేపదే అబద్ధాలు చెప్పడమే మోదీ పని
- "రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై మోదీ తన 97 నిమిషాల ప్రసంగంలో ముఖ్యమైన, అవసరమైన విషయం ఒక్కటీ చెప్పలేదు
- ఇంకా వందేళ్లు, 75 ఏళ్లు, 50 ఏళ్ల కిందటి సంగతులే మాట్లాడుతున్నారు

### గోదావరి జలాలను అడ్డుపెట్టుకుని..

# తెలంగాణను కొల్లగొట్టారు



- రూ.లక్ష కోట్లు తిన్న కేసీఆర్, కేటీఆర్‌లను కాపాడుతున్నదెవరు?
- కేసీఆర్‌కు దత్తపుత్రుడిలా కిషన్‌రెడ్డి వ్యవహారశైలి
- భారాస, భాజపా ఒకటే.. వారికి ఓటేస్తే మూసీలో కలిసినట్లే..
- 70 వేల ఉద్యోగాలిచ్చాం.. లెక్క పెట్టుకోండి..
- ఇందులో ఒక్క తల తగ్గినా నా తల తీసుకుంటా..సీఎం రేవంత్‌రెడ్డి సవాల్

**నిజామాబాద్**

గోదావరి జలాలను అడ్డం పెట్టుకుని అప్పటి భారాస పాలకులు తెలంగాణను కొల్లగొట్టారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విరుచుకుపడ్డారు. 'కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో రూ.లక్ష కోట్లు దిగమింగిన కేసీఆర్, కేటీఆర్‌లను కాపాడుతున్నదెవరు' అంటూ భాజపా నేతలను ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం బర్దీపూర్ శివారులో శుక్రవారం నిర్వహించిన 'ప్రజాపాలన–ప్రగతిబాట' బహిరంగ సభలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ తదితరులతో కలిసి ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగించారు. "భారాస హయాంలో కాళేశ్వరాన్ని ఏటీఎంగా మార్చారని ప్రధాని మోదీ, అమిత్‌షా అప్పట్లో ఆరోపించారు. తమకు అవకాశమిస్తే 48 గంటల్లో కేసీఆర్, హరీశ్‌లను జైల్లో పెడతామని చెప్పారు. మేం శాసనసభలో చర్చించి.. ఆరు నెలల కిందటే కాళేశ్వరం అంశాన్ని సీబీఐకి ఇచ్చాం. 48 గంటల్లో బాధ్యులను జైల్లో పెడతానన్న కిషన్‌రెడ్డి ఎక్కడ దాక్కున్నారు? ఫార్ములా–ఈ కేసును కేంద్రానికి పంపిస్తే మోదీ కార్యాలయంలో మూలన పడేశారు. భారాస నాయకులను కాపాడుతున్నదెవరో నిజామాబాద్ ఎంపీ అర్వింద్‌కు కనిపించడం లేదా? తెలంగాణ నుంచి 8 మంది భాజపా ఎంపీలను గెలిపిస్తే మోదీ నిధులు ఇవ్వరా? కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లను కేంద్ర మంత్రులుగా చేశారు కానీ.. హైదరాబాద్ మెట్రో విస్తరణకు, మూసీ ప్రక్షాళనకు, రీజినల్ రింగ్‌రోడ్డుకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. భారాస, భాజపాలది విడదీయరాని బంధం. వీళ్లలో ఎవరు గెలిచినా ఒకటే. వారికి ఓట్లు వేస్తే మూసీలో కలిసినట్లే. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును ఒక్కటే - మిగతా 2లో



## విద్య.. మోయలేని భారం కాదు

- పరీక్షలను పండుగలా భావించాలి
- మార్కులు ఒక్కటే పరమావధి కాదు
- జీవితాన్ని మెరుగుపర్చుకోవడంపై దృష్టి పెట్టాలి
- బలమైన సంకల్పం ఉంటే జీవన విధానం మారుతుంది

5

### కాంగ్రెస్, భారాస

# తోడు దొంగలు

- 14%ముస్లిం రిజర్వేషన్లకు రేవంత్‌రెడ్డి యత్నం
- బీసీలు ఓట్లతోనే కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుతారు
- కాంగ్రెస్ సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే పొంది అమలు చేస్తోంది
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్–ఆమనగల్లు**

ముస్లింలకు మొత్తంగా 14 శాతం రిజర్వేషన్లను కల్పించి అసలైన బీసీలకు అన్యాయం చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. "ఉమ్మడి ఏపీలో కాంగ్రెస్ పార్టీ 4 శాతం ముస్లిం రిజర్వేషన్లను ప్రవేశపెట్టిన సందర్భంలో హైకోర్టు వాటిని రెండుసార్లు కొట్టివేసింది. కాంగ్రెస్ సుప్రీంకోర్టుకు వెళ్లి స్టే పొంది అమలు చేస్తోంది. కులసర్వే ముసుగులో కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ఒక సర్వే నిర్వహించి రాష్ట్రంలో బీసీ జనాభాను పెద్దమొత్తంలో - మిగతా 2లో

### మూడు వారాల్లో

# తేల్చాల్సిందే!



- లేకపోతే మేమే జోక్యం చేసుకుని చర్యలు చేపడతాం
- ఫిరాయింపులపై స్పీకర్‌కు సుప్రీంకోర్టు స్పష్టీకరణ
- తదుపరి విచారణ మూడు వారాలకు వాయిదా
- ఒకవేళ నిర్ణయం వెలువడకపోతే తామే నేరుగా జోక్యం చేసుకుని తదుపరి చర్యలు చేపట్టాల్సి ఉంటుందని స్పష్టం
- 'అనర్హత పిటిషన్లపై విచారణ ప్రక్రియ ఇప్పటికే కొనసాగుతోంది
- పెండింగ్‌లో ఉన్న మొత్తం పిటిషన్లలో ఒకదానిపై ఇప్పటికే నిర్ణయం

**న్యూఢిల్లీ**

తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంపై సుప్రీంకోర్టు మరో సారి డెడ్ లైన్ విధించింది. అనర్హతలకు సంబంధించి దాఖలైన పిటిషన్లపై నిర్ణయం తీసుకోవడంలో జరుగుతున్న కాలయాపనపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. మూడు వారాల్లోగా ఈ పిటిషన్లపై నిర్ణయం తీసుకోవాలని అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశించింది. ఒకవేళ నిర్ణయం వెలువడకపోతే తామే నేరుగా జోక్యం చేసుకుని తదుపరి చర్యలు చేపట్టాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీద్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ కేసును విచారించింది. తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ తన వాదనలు - మిగతా 2లో

### కాంగ్రెస్ పాలనలో స్కామ్‌లే..

# స్కీమ్‌లు లేవు



- కారుకు ఓటేసి కేసీఆర్‌ను సీఎం చేసే ప్రస్థానం ప్రారంభించండి 2లో
- సిరిసిల్ల, వేములవాడ ప్రచార సభల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



# వాయిదా పర్వం

- సభ ప్రారంభం కాగానే విపక్ష సభ్యులు పలు అంశాలపై ఆందోళన
- ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకెళ్లారు

5లో

# జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య


**కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో వైరా మున్సిపాలిటీ కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపును కాక్షిస్తూ జిల్లా ఐ యన్ టి యు సి అద్యక్షులు అధ్యక్షులు కొత్తా సీతారాములు , జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజెండ్ల సాయి కుమార్, జిల్లా సేవాదళ్ అద్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అద్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, జిల్లా కె కె సి అద్యక్షులు విప్లవ కుమార్,ఖమ్మం నగర ఐ యన్ టి యు సి అద్యక్షులు నరాల నరేష్ నాయుడు,సైదులు ,మున్నా లతో కలిసి విస్తృత ప్రచారం నిర్వహించినారు.**





**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఫిబ్రవరి 6** ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ గత పదేళ్లు పాలించిన బి ఆర్ ఎస్ సామాన్యునికి చేసింది ఏమీలేదని మన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి తర్వాత ప్రభుత్వం ప్రజా పాలన గావిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరియు సహచర మంత్రి వర్గ సహచరులతో కలిసి రాష్ట్రం ప్రగతి బాటలో నడుస్తున్నదని అన్నారు. గత పాలకులు వరివేస్తే ఉరేనని భయపెట్టారని, వైరా రిజర్వాయర్ కు సీతమ్మ సాగర్ లింక్ కెనాల్ ద్వారా నీటిని తరిస్తున్నామని, వరి క్వింటాలుకు 500 బోనస్ ఇచ్చి రైతులను ఆర్థికంగా ఆదుకొంటున్నారని, ప్రతి నియోజక వర్గానికి 200 కోట్లు మంజూరు చేసి అధునాతన సౌకర్యాలతో ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేస్తున్నారని, పేదలకు రేషన్ కార్డులు తద్వారా సన్న బియ్యం పంపిణీ, మహిళలకు వడ్డీలేని రుణాలు అనేక అభివృద్ధి పనులను చేస్తున్నారని, అదే విధంగా మున్సిపాల్టీల అభివృద్ధికి పాటు పడుతున్నారని అన్నారు. పదేళ్లు మంత్రిగా ఉండి చేసింది ఏమీలేదని అటువంటి వారు కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉన్నదని ఎద్దేవా చేశారు. ప్రజలు విజ్ఞులు అని, అభివృద్ధి కొనసాగాలని అందుకు ప్రభుత్వానికి మద్దతుగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు కొంటేముక్కల నాగేశ్వరరావు, కొంగర సంగయ్య, రాములు, పందిరాజు గౌడ్, లక్ష్మీ , పుష్ప, మంగ, రమ, ప్రగతి తదితర నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా మాఘ పంచమి కుంకుమ పూజలు



**జగిత్యాల, ఫిబ్రవరి06, అక్షర రేఖ రిపోర్టర్** జగిత్యాల పట్టణం చింతకుంట చెరువు సమీపంలో గల శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో 2026 ఫిబ్రవరి06 మాఘ మాసం, శుక్ల పక్షం, శుక్రవారం పంచమి పర్వదినం పురస్కరించుకొని ఆలయంలో మాతల చే ఘనంగా అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్రపారాయణం చేసారు. పారాయణం తదుపరి మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించారు తదుపరి కొందరు భక్తులు కోరిన కోరికలు తీర్చే దేవత అమ్మ వారికి ముడుపులు కట్టారు ఈ కార్యక్రమంలో శ్రీ సాయి జ్ఞానయజ్ఞం ట్రస్ట్ విజయవాడ వారు విచ్చేసినటు వంటి భక్తులకు హనుమాన్ చాలీసా పుస్తకాలు ఉచితంగా పంపిణి చేసారు ఈ కార్యక్రమము లో దేవాలయ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వర్కింగ్ ప్రసిడెంట్ వోద్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వడ్లగట్ట స్వాతి, భారతాల గీత, సంధ్య, సుజాత, భాగ్య లక్ష్మి, రుచిత, నీరజ, ఉషారాణి, రమ్య, సన్నిహిత, లక్ష్మి, గీతాంజలి. అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదులతో సమావేశమైన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,

**మాజీ ఎమ్మెల్యే కోండబాల కోటేశ్వరరావు ,టీడీపీ నాయకులు వాసిరెడ్డి రామనాధం ..**




**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఫిబ్రవరి 6** ఖమ్మం జిల్లా మధిర మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా మధిర మున్సిపాలిటీ లోని న్యాయవాదులతో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,మాజీ ఎమ్మెల్యే కోండబాల కోటేశ్వరరావు ,టీడీపీ నాయకులు వాసిరెడ్డి రామనాధం సమావేశమైనారు..ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు..అధికార పార్టీ కి మద్దతు ఇవ్వడం ద్వారా మీ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది అన్నారు.. మధిర నియోజకవర్గాన్ని భట్టి విక్రమార్క చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు మీరు అండగా నిలబడాలని ఆకాంక్షించారు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు..

## జాబితాపూర్ గౌడ సంఘం అధ్యక్షుడిగా అనుపురపు మునిందర్ గౌడ్ ఏకగ్రీవం

**గౌడ సంఘం అభివృద్ధికి కట్టుబడి ఉంటాం.**

**నూతన అధ్యక్షులు మునిందర్ గౌడ్**





**జగిత్యాల. ఫిబ్రవరి 6. అక్షర రేఖ రిపోర్టర్** జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ గౌడ సంఘం భవనంలో జరిగిన ఈసమావేశంలో కుల బాంధవులందరూ ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు. సంఘం బలోపేతానికి కులస్తుల సంక్షేమం కోసం కట్టుబడి ఉండేలా బాధ్యులుగా ఎంపిక చేశారు. అధ్యక్షులు అనుపురపు మునిందర్ గౌడ్,ఉపాధ్యక్షులు బొమ్మకంటి తిరుపతి గౌడ్, కారోబార్, ఏగోలపు నరేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులు బత్తిని లచ్చన్న గౌడ్,తాంద్ర జలంధర్ గౌడ్, కందుల శేఖర్ గౌడ్,జాగిరి చంద్రశేఖర్ గౌడ్, గర్వందుల వంశీ గౌడ్,బుర్ర రాజ్ కుమార్ గౌడ్,బొమ్మకంటి లక్ష్మీనారాయణ గౌడ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు మునిందర్ గౌడ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు గ్రామ గౌడ కులస్తులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. సంఘం అభివృద్ధికి, గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. నూతన కార్యవర్గానికి గ్రామస్తులు, కుల బాంధవులు శుభాకాంక్షలు తెలిపారు

## మున్సిపాలిటీల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం..



రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఫిబ్రవరి 6** మధిర మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కోండబాల కోటేశ్వరరావు ,టీడీపీ నాయకులు వాసిరెడ్డి రామనాధం తో కలిసి గడప గడపకు వెళ్లి ఓటర్లను కలిశారు.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక ప్రజాహిత నిర్ణయాలు తీసుకుందని తెలిపారు..మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు, కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని స్పష్టం చేశారు..ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మిరియాల రమణ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ లో "స్కూలొంపిక్స్-2026" పేరిట క్రీడా ఉత్సవాలు





**జగిత్యాల, ఫిబ్రవరి 6 అక్షర రేఖ రిపోర్టర్** దజ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే వార్షిక క్రీడోత్సవాలు ఈ సంవత్సరం "స్కూలోంపిక్స్ 2026 వీవవ్" పేరుతో ఘనంగా నిర్వహించబడనున్నాయి. ఈ క్రీడోత్సవాలు 2026 ఫిబ్రవరి 6, 7 మరియు 8 తేదీలలో జగిత్యాల పట్టణంలోని గీతా విద్యాలయం గ్రౌండ్ లో అత్యంత వైభవంగా జరుగనున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు నాలుగు విభాగాలుగా విడిపోయి వివిధ క్రీడా విభాగాలలో తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. పరుగుపందాలు, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రోబాల్, లాంగ్ జంప్, షాట్‌పుట్ తదితర అథ్లెటిక్ మరియు జట్టు క్రీడలు నిర్వహించబడతాయి. విజేతలకు బహుమతులు, పతకాలు, ప్రశంసాపత్రాలు అందజేయబడతాయి. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా జిల్లా ట్రాస్మ అధ్యక్షుడు శ్రీధర్ రావు గారు, జ్యోతి హైస్కూల్ ఐఐటీ అకాడమీ డైరెక్టర్ హారి చరణ్ రావు, గ్యాన్ స్కూల్ డైరెక్టర్ హారి చరణ్ రావు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రిడోత్సవాలని ప్రారంభించి విద్యార్థి దశ లో క్రీడల యొక్క ప్రాముఖ్యత ను వివరించారు. విద్యార్థులతో పాటు ముఖ్య అతిథిలు కూడా పలు ఆటలలో పాల్గొని వారిని ఉత్సాహపరిచారు. రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అలాగే విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, జట్టు భావన మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే ఈ క్రీడోత్సవాల ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ హారి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో జిన్నారం గడ్డపై బి.ఆర్.ఎస్ జెండా ఎగరేస్తాం





**మాజీ మంత్రివర్యులు హరీష్ రావు**



**జిన్నారం మున్సిపల్ ఫిబ్రవరి 6 (అక్షర రేఖ న్యూస్)** జిన్నారం మున్సిపాలిటీకి చెందిన రాళ్లకత్వ గ్రామంలో, మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులతో విస్తృత స్థాయి ముఖ్య సమావేశం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా జిన్నారం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని కూడా అధికారికంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, జిన్నారం చేయడంపై సుదీర్ఘంగా చర్చించడం జరిగింది. ముఖ్యంగా ప్రతి వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవడం, బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో పనిచేసి పార్టీ బలాన్ని గ్రామగ్రామానికీ తీసుకెళ్లడం వంటి అంశాలపై స్పష్టమైన దిశానిర్దేశం ఇవ్వడం జరిగింది. అలాగే గతంలో కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాల్సిన అవసరాన్ని నాయకులు ఈ సందర్భంగా తెలియజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, అమలుకాని హామీలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం ద్వారా జిన్నారం మున్సిపాలిటీలో పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం, ఆత్మవిశ్వాసం పెరిగిందని, బీఆర్ఎస్ పార్టీ మరోసారి ప్రజల ఆశీర్వాదంతో విజయం సాధించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతుందని నాయకులు ప్రభాకర్ సొంతం గుటికి చేరుకున్నారు పార్టీ కండువ కప్పి పార్టీలోకి మాజీ మంత్రివర్యులు హరీష్ రావు ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో పటాన్చెరు బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి సత్యనారాయణ ఉద్యమ నేత వెంకటేశం గౌడ్ యువ నాయకుడు పృథ్వి రాజ్ జిన్నారం మండల ఇంచార్జ్ మాణిక్ యాదవ్ మండల అధ్యక్షులు రాజేష్ నాయకులు కార్యకర్తలు వార్డ్ అభ్యర్థులు భారీ ఎత్తున మహిళలు యువకులు పాల్గొన్నారు.

## న్యాయవాదులతో సమావేశమైన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,మాజీ ఎమ్మెల్యే కోండబాల కోటేశ్వరరావు ,టీడీపీ నాయకులు వాసిరెడ్డి రామనాధం ..



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఫిబ్రవరి 6** ఖమ్మం జిల్లా మధిర మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా మధిర మున్సిపాలిటీ లోని న్యాయవాదులతో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,మాజీ ఎమ్మెల్యే కోండబాల కోటేశ్వరరావు ,టీడీపీ నాయకులు వాసిరెడ్డి రామనాధం సమావేశమైనారు..ఈ సందర్భంగా రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు..అధికార పార్టీ కి మద్దతు ఇవ్వడం ద్వారా మీ సమస్యలకు పరిష్కారం లభిస్తుంది అన్నారు.. మధిర నియోజకవర్గాన్ని భట్టి విక్రమార్క చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు మీరు అండగా నిలబడాలని ఆకాంక్షించారు, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు..

## జగిత్యాల జిల్లా రా రైస్ మిల్ ప్రెసిడెంట్ గా పోచమ్మల ప్రవీణ్



**జగిత్యాల, ఫిబ్రవరి06, అక్షర రేఖ రిపోర్టర్** జగిత్యాల జిల్లా రా రైస్ మిల్స్ అసోసియేషన్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ ఎన్నికల్లో జగిత్యాల జిల్లా రా రైస్ మిల్ ప్రెసిడెంట్ గా పోచమ్మల ప్రవీణ్ కుమార్ ,ప్రధాన కార్యదర్శిగా రాచకొండ విజయ్ కోశాధికారిగా నాగేందర్ రెడ్డి వైస్ ప్రెసిడెంట్ గా ఇరుకుల్లా విక్రమ్, ఆనంతులు శ్రీధర్ జాయింట్ సెక్రటరీ గా సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి,బట్టు ప్రవీణ్, పెద్ది శ్రీరాములు, ఆనంతులశ్రీధర్,నాగమల్ల గంగాధర్, పెరుక శ్రీనివాస్, పలువురు మిల్లర్లు పాల్గొన్నారు

## 20వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముమ్మరంగా ఇంటింటి ప్రచారం


**మమ్మల్ని ఆశీర్వదిస్తున్న వార్డు సభ్యులకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటా**

**అభ్యర్థి జింక సుమలత రవీందర్ ముదిరాజ్**



**జిన్నారం మున్సిపల్ ఫిబ్రవరి 6 (అక్షర రేఖ న్యూస్)** జిన్నారం మున్సిపల్ పరిధిలో జరగనున్న ఎలక్షన్ లో భాగంగా రాళ్లకత్వ 20వ వార్డు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తరఫున 20వ వార్డుకు జింక సుమలత రవీంద్ర ముదిరాజ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ప్రజల నామ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని తెలుపుతూ గ్రామాన్ని అభివృధి పథం లో నడుపుతూ, ఇపుడు మీరు కౌన్సిలర్ అభ్యర్థిగా నన్ను మీరు అందరూ ఆశీర్వదించి గెలిపించినట్లయితే మీ యొక్క సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని తెలిపారు ముమ్మరంగా ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రచారంలో దూసుకెళ్తున్నారు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చ వరకు మీకు అండదండ ఉంటానని వారు అన్నారు ప్రజలనుంచి వచ్చే ఆదరణ ఎల్లప్పుడు మర్చిపోలేనిదని ఒక్క అవకాశం ఇచ్చి చూడండి అభివృద్ధి ఎలా ఉంటుందో చేసి చూపిస్తానని ఆమె అన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలకు అందరికీ అందేలా చూస్తానని వారు ఇంటింటి ప్రచారంలో తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# మాఘ మాసం పంచమి సందర్భంగా ప్రత్యేక కుంకుమ పూజలు.



అమ్మ వారికి ముడుపు సమర్పణ.





**జగిత్యాల జిల్లా ఫిబ్రవరి. 6 అక్షర రేఖ న్యూస్ సురేష్** శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో, చింత కుంట చెరువు దగ్గర, జగిత్యాల కుంకుమ పూజలు జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవా సమితి అధ్వర్యంలో తేదీ: 06.02.2026, మాఘ మాసం, శుక్ల పక్షం, శుక్రవారం పంచమి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు. కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం బహుకరించడం జరిగినది. తదనంతరం అమ్మ వారికి ముడుపులు కట్టారు తదనంతరం శ్రీ సాయి జ్ఞానయజ్ఞం ట్రస్ట్, విజయవాడ వారు హనుమాన్ చాలీసా బుక్స్ ఉచితంగా పంపిణి చేసారు ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ల రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు వడ్లగట్ల స్వాతి, భారతాల గీత, సంధ్య, సుజాత, భాగ్య లక్ష్మి, రుచిత, నీరజ, ఉషారాణి, రమ్య, సన్నిహిత, లక్ష్మి, గీతాంజిలి. అర్చకులు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రాళ్లకత్వ ఎన్నికల ప్రచారంలో దూసుకెళ్తున్న స్వాతంత్ర అభ్యర్థి అనూష గణేష్

అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటా




**జిన్నారం మున్సిపల్ ఫిబ్రవరి 6 (అక్షర రేఖ న్యూస్)**జిన్నారం మున్సిపల్ పరిధిలో జరగనున్న ఎన్నికల్లో భాగంగా రాళ్లకత్వ 20వ వార్డు స్వతంత్ర అభ్యర్థి వీరబోయిన అనూష గణేష్ ఎలక్షన్ లో భాగంగా గ్రామంలో గతంలో ఉప సర్పంచ్ గా ఉన్నప్పుడు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశాను మళ్లీ కౌన్సిలర్ గా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి 20 వార్డు అభివృద్ధి చేసి చూపిస్తా నిరంతరం మీ సేవకురాలిగా ప్రజల్లో ఉండి మీ సమస్యలు తీరుస్తానని మాట ఇస్తున్నాను నిరంతరం ప్రజల్లో ఉంటూ సమస్యలను నా సమస్యలుగా పరిగనలోకి తీరుస్తాను ఫిబ్రవరి 11న జరగబోయే ఎన్నికల్లో కత్తెర గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించగలరని కోరుతున్నాను అని ఆమె అన్నారు ప్రజలు అందించే దీవెనలు ఎల్లప్పుడూ మర్చిపోలేని ప్రచారంలో అడుగడుగునా నీరాంజనాలు పలుకుతున్న మహిళలకు యువకులకు గ్రామ పెద్దలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఇదేవిధంగా మీ దీవెనలతో భారీ మెజార్టీతో గెలిపించాలని ఈయన బోయిన అనూష గణేష్ అన్నారు

## ప్రజలు నిర్భయంగా, స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలి...

శాంతి భద్రతల పరిరక్షణ కోసం మెదక్ మున్సిపాలిటీ లో భారీ ఫ్లాగ్ మార్చ్.


మెదక్ జిల్లా అదనపు ఎస్పీ మహేందర్



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, ఫిబ్రవరి 06(అక్షర రేఖా న్యూస్):** శనివారం, జిల్లా పోలీస్ సిబ్బందితో కలిసి నిర్వహించిన ఈ ఫ్లాగ్ మార్చ్ మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమై, న్యూ బస్టాండ్, అంబేద్కర్ సర్కిల్, ఓల్డ్ బస్సు స్టాండ్, గర్ల్స్ హై స్కూల్, మార్కెట్ లోని పొట్టి శ్రీరాములు విగ్రహం, చామన్ హనుమాన్ టెంపుల్, రాందాస్ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మహేందర్ గారు మాట్లాడుతూ, మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరుగేలా, ఎన్నికల సమయంలో చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే అవకాశం లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, అసాంఘిక శక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా, భయభ్రాంతులకు గురికాకుండా తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని తెలిపారు. ఎన్నికల సమయంలో ఏదైనా సమస్యలు తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఫ్లాగ్ మార్చ్ ద్వారా ప్రజల్లో భద్రతా భావం, నమ్మకం పెరుగుతుందని, పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మెదక్ డీయస్పి ప్రసన్న కుమార్, మెదక్ టౌన్ సీఐ మహేష్, రూరల్ సీఐ జర్జ్, మెదక్ డివిజన్ ఎస్సైలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## రాజంపేట మండలం చెందిన శివకుమార్ గారి వివాహా వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసి.,











**కామారెడ్డి అక్షర రేఖ ప్రతినిధి ఫిబ్రవరి6** 2).కామారెడ్డి మున్సిపాలిటి పరిధిలోని 09వ వార్డుకి నిశ్చితార్థ కార్యక్రమంలో పాల్గొని కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించిన.,బి ఎన్నికల వాడి వేడి పెరిగింది నాయక్ ఆసక్తికర వ్యాఖ్యలు చేస్తూ తీవ్రంగా మండిపడ్డారు. అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. హస్తం గుర్తుపై అమూల్యమైన ఓటు వేసి, కాంగ్రెస్ పార్టీ వార్డు కౌన్సిలర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. నాడు సంక్షోభం...! నేడు సంక్షేమం.....!! కాంగ్రెస్ ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం...!!! రాష్ట్ర మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా నేడు కామారెడ్డిపట్టణంలోని 18వ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపును ఆకాంక్షిస్తూ, గడప గడపకు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ,ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ, మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుపై వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓట్లను అభ్యర్థించిన కామారెడ్డి ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, పట్టణ ముఖ్య నాయకులు, అభ్యర్థులు, మహిళలు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు పంపిణీలో అన్ని కులాలకు, అన్ని మతాలకు సమాన న్యాయం జరిగిందని ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. యువతర, చురుకైన నాయకుడు నాయకత్వాన్ని ప్రజలు ప్రశంసిస్తూ, ఆయన మార్గదర్శకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని అభినందిస్తున్నారు. అదే సమయంలో, బీఆర్ఎస్ మరియు ఇతర పార్టీలపై అనేక వర్గాల ప్రజలు అసంతృప్తిగా ఉన్నారు. అన్ని కులాలకు, మతాలకు న్యాయం చేయకుండా, టికెట్ల పంపిణీని డబ్బుల ఆధారంగా చేస్తున్నారని వారు భావిస్తూ నిరాశ వ్యక్తం చేస్తున్నారు. అన్ని నివేదికల కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించబోతుందని సూచిస్తున్నాయి.ళ్ళ పంపిణీలో అన్ని కులాలకు, అన్ని మతాలకు సమాన న్యాయం జరిగిందని ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. యువతర, చురుకైన నాయకుడు, నాయకత్వాన్ని ప్రజలు ప్రశంసిస్తూ, ఆయన మార్గదర్శకత్వంలో జరుగుతున్న అభివృద్ధిని అభినందిస్తున్నారు. అదే సమయంలో, బీఆర్ఎస్ మరియు ఇతర పార్టీలపై అనేక వర్గాల ప్రజలు అసంతృప్తిగా ఉన్నారు. అన్ని కులాలకు, మతాలకు న్యాయం చేయకుండా, టికెట్ల పంపిణీని డబ్బుల ఆధారంగా చేస్తున్నారని వారు భావిస్తూ నిరాశ వ్యక్తం చేస్తున్నారు. అన్ని నివేదికలు కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించబోతుందని సూచిస్తున్నాయి. గడచిన రెండేళ్లలో రూ.17 వేల కోట్ల నిధులు విడుదల 4 వేలకు పైగా పనులు చేపట్టిన ప్రజా ప్రభుత్వం మీ ప్రజా ప్రభుత్వంలో వైద్య రంగానికి పెద్దపీట.. ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా భారీగా నిధుల కేటాయింపు కార్పొరేట్ వైద్యాన్ని పేదల చెంతకు చేర్చిన మన ప్రభుత్వం..

# ఇంటింటి ప్రచారం

3వ వార్డులో గీతా రాకేష్ పూరెల్ల విస్తృత క్యాంపెయిన్



**జమ్మికుంట: ఫిబ్రవరి 06, అక్షర రేఖ :** మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి గీతా రాకేష్ (పూరెల్ల) ఎన్నికల ప్రచారం విస్తృతంగా చేస్తున్నారు. జనంతో మమేకమవుతూ అందరినీ ఆత్మీయంగా పలకరిస్తూ.. ఓట్లు అభ్యర్థిస్తున్నారు. కారు గుర్తుకు ఓటు వేసి తమను నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరుతున్నారు. 3వ వార్డు ప్రజల సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా తాను ముందుకు సాగుతానని స్పష్టం చేస్తున్నారు. తనను కౌన్సిలర్ గా గెలిపిస్తే తాను చిత్తశుద్ధితో వార్డు అభివృద్ధికి కృషి చేస్తానని వెల్లడించారు. 3వ వార్డు ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తాను కౌన్సిలర్ బరిలో నిలిచానని. గీతా రాకేష్ (పూరెల్ల) వెల్లడించారు. జనం కోసం 24/7 అందుబాటులో ఉంటానని, వారికి పిలుపు దూరంలోనే ఉంటూ.. సేవనే పరమావధిగా భావించే తనకు అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరుతున్నారు. చేయి గుర్తుకు ఓటేయాలని కోరుతూ గీత రాకేష్ తరపున కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు కార్యకర్తలు బలంగా విస్తృతంగా క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారు. 3వ వార్డులో కాంగ్రెస్ జెండా రెపరెపలాడట మే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో బలంగా పనిచేస్తున్నారు. ప్రతి ఇంటికీ చేరువై.. అందరినీ ఆత్మీయంగా పలకరిస్తూ.. సేవే పరమావధిగా ముందుకు వస్తున్న తమను ఆదరించి ఆశీర్వదించాలని ప్రజలను వినమ్రంగా గీతా రాకేష్ కోరారు.

## మధిర మున్సిపాలిటీ లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు విస్తృత ప్రచారం..

16వ డివిజన్ లో ఓటర్లతో మమేకం..

కాంగ్రెస్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపు.



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఫిబ్రవరి 6** మధిర మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో 16వ డివిజన్ లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే కోండబాల కోటేశ్వరరావు ,టీడీపీ నాయకులు వాసిరెడ్డి రామనాధం విస్తృతంగా పర్యటించారు..ఈ సందర్భంగా 16వ వార్డును సందర్శించి ప్రజలను కలిశారు.స్థానికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. .మున్సిపాలిటీ ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు..అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు...

## అత్యవసర సమయంలో రక్త దానం చేసిన మమ్మద్




**జగిత్యాల జిల్లా అక్షర రేఖ న్యూస్ ఫిబ్రవరి5.** జగిత్యాల జిల్లా లింగం పేట్ గ్రామానికి చెందిన కార్తీక్ అనే పెషేంట్ కు అత్యవసర పరిస్థితి లోదీ+ వాణ్రూ అవసరం అని పెషేంట్ బంధువులు ఈ రోజు సాయంత్రం కాల్ చేయడం తో వెంటనే మమ్మద్ బాబుజాన్ స్పందించి వాణ్రూ ప్లేట్ లెట్స్ దానం చేయడం జరిగింది. అత్యవసర పరిస్థితిలో రక్తదానం ప్లేట్ లెట్స్ దానం చేయండి ప్రాణ దాతలుగా చరిత్ర లో నిలవండి. ఫిబ్రవరి మాసం లో పుట్టినరోజు జరుపుకుంటున్న ప్రాణ దాతలకు ఈ డొనేషన్ అంకితం చేసిన మహ్మద్ బాబుజాన్

## అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా అన్నప్రాసన కార్యక్రమం

అన్నప్రాసన కార్యక్రమం పౌష్టిక హారము, బాలామృతము పంపిణి



**జగిత్యాల,ఫిబ్రవరి06, అక్షర రేఖ రిపోర్టర్** జగిత్యాల రూరల్ మండలం తాటిపల్లి గ్రామం లో అంగన్వాడీ కేంద్రం లో ఏడు నెలల నుండి మూడు సంవత్సరాల లోపు పిల్లలకి పౌష్టికహారము మరియు బాలామృతం పంపిని చేసారు అలాగే పిల్లలకి అన్నప్రాసన చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంగారెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీల్లో అందించే పోషకాహారాన్ని గర్భిణులు, చిన్నారులు సద్వినియోగం చేసుకొని, ఆరోగ్యవంతంగా తయారు కావాలని సూచించారు. అంగన్వాడీలు సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని తల్లిదండ్రులు చిన్నారులకు అందించి, వారు ఎత్తుకు తగ్గ బరువు ఉండేలా చూడాలని చెప్పారు. తదుపరి యం ఐ హె ఛ్ పి అనూషమాట్లాడుతూ బాలామృతం తినడం వల్ల పిల్లలు శారీరకంగా, మానసికంగా దృఢంగా మారుతారని చెప్పారు. ఇది వారి ఎదుగుదలకు ఎంతో తోడ్పడుతుందని వివరించారు ఈ కార్యక్రమం లో ఎంపీడీఓ రమాదేవి , సర్పంచ్ బొలిశెట్టి గంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి హుమే ఉమెరా, యం ఐ ఏ ఛ్ పి అనూష, అంగన్వాడీ టీచర్స్ శిరీష, పద్మ, భాగ్య, ఏ ఎన్ యం శిరీష ఆశ వర్కర్స్ హేమలత, లత, జల గ్రామ పంచాయతీ కారోబార్ కిరణ్ రెడ్డి పిల్లలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు

## ప్రైమ్ వీడియో విలేఖరితో ముఖాముఖి



**జమ్మికుంట, ఫిబ్రవరి 06, అక్షర రేఖ :** ఈరోజు ప్రైమ్ వీడియో విలేకర్ తో ముఖాముఖ 22వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి అయిన మంద రాధ గారు ప్రచారంలో గడపగడప ప్రచారం చేస్తూ గౌరవ కేసీఆర్ గారు చేసినటువంటి సంక్షేమ పథకాలను మరియు మేం 22వ వార్డుకు ప్రజానీకానికి ఏం చేయాలో అని అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ మరి కాంగ్రెస్ నాయకులైన బిజెపి నాయకులైన వారు ఎవరు కూడా ఇదివరకు వారు ప్రాతినిధ్యం వహించిన వార్డులో ఎటువంటి డెవలపింగ్ చేయకుండా సిట్టింగ్ స్థానాన్ని వదిలేసి ఇక్కడి 22వ వార్డులో పోటీ చేస్తున్నారు మరి 22వ వార్డు ప్రజానీకానికి అనునిత్యం సేవలందిస్తున్న టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంద రాధా గారిని ప్రజలు బ్రహ్మరథం పడతా ఉన్నారు. మరి మేము గెలిస్తే 22వ వార్డును రోడ్లో డ్రైనేజీలు మరియు ఒక లైబ్రరీ కంప్యూటర్ సెంటర్ మరియు పార్క్ అట్లాగే ఈ కుటుంబంలోనైనా ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి మా వంతు సహాయంగా 2016 ఇస్తామని అంతేకాకుండా నిరుపేద ఆడబిడ్డ పెళ్లికి 2016లో కానుకగా ఇస్తామని మరియు ప్రతి మూడు నెలలకు ఒకసారి హెల్త్ క్యాంప్ నిర్వహిస్తామని తెలపడం జరిగింది జై టిఆర్ఎస్ జై జై బి ఆర్ ఎస్ కారు గుర్తుకే మన ఓటు వేయాలని కోరారు.

## సిపిఎం అభ్యర్థిని గెలిపించండి

సిపిఎం రాష్ట్ర నాయకులు శ్రీరాం నాయక్



**జోగులాంబ గద్వాల, ఫిబ్రవరి 06 (అక్షర రేఖ) :** అలంపూర్ మున్సిపాలిటీ ఎన్నికల్లో ఐదవ వార్డులో పోటీ చేస్తున్న సిపిఎం అభ్యర్థి రేపల్లె దేవదాసును గెలిపించాలని సిపిఎం రాష్ట్ర నాయకులు శ్రీరాం నాయక్ సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి ప్రజలను కోరారు. జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ పట్టణంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఐదవ వార్డులో పార్టీ నాయకులతో కలిసి వారు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే సిపిఎం అభ్యర్థిని గెలిపించాలని ఓటర్లను కోరారు. ఇండ్ల సమస్యల పరిష్కారం కోసం, వరద బాధితుల సమస్యల పరిష్కారం కోసం పట్టణంలో అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించినట్లు గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం వరద బాధితుల సమస్యలపై పాలకులను ప్రశ్నించే సిపిఎం పార్టీ అభ్యర్థిని గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి రాజు, జీకే ఈదన్న, నాయకులు వెంకటస్వామి, నరసింహ, మౌలాలి, రాజేష్, మధు, పుల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# మహిళా న్యాయవాది హత్యపై తెలంగాణవ్యాప్తంగా న్యాయవాదుల ఆందోళనలు

అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చేయాలని డిమాండ్

**హైదరాబాద్:** మహిళా న్యాయవాది హత్య ఘటనను సరిగా నిర్వహించలేదని ఆరోపిస్తూ, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం న్యాయవాదులు ఆందోళనలు చేపట్టారు. హత్యకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. న్యాయవాదులు తమ వృత్తిలో భద్రత లేకుండా పనిచేస్తున్నారని, న్యాయవాదులు మరియు వారి కుటుంబాలకు రక్షణ కల్పించే చట్టం ఇప్పటికీ లేకపోవడం దురదృష్టకరమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మీడియాతో మాట్లాడిన మిర్ ఖుర్రం అలీ తరువాత మీడియాతో మాట్లాడిన అడ్వకేట్ మిర్ ఖుర్రం అలీ, సొసైటీ ఫర్ సివిల్ లీగల్ ఎయిడ్స్ అధ్యక్షుడు, న్యాయవాదుల భద్రతపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. “న్యాయవాదుల ప్రాణాలకు, వారి కుటుంబాల భద్రతకు బాధ్యత ఎవరిది?” అని ఆయన ప్రశ్నించారు. “డాక్టర్లు, పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు, ఆర్టీసీ డ్రైవర్లకు రక్షణ చట్టాలు ఉన్నాయి. మరి ప్రజాస్వామ్యంలో నాల్గవ స్తంభంగా ఉన్న న్యాయవాదులకు ఎందుకు రక్షణ లేదు?” అని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి వెంటనే శాసనసభలో అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని




ఆయన డిమాండ్ చేశారు. న్యాయవాదిని కలచివేసిన హత్య ఘటన ఈ ఆందోళనలకు కారణమైన ఘటనలో చెవెళ్ల కోర్టులో ప్రాక్టీసింగ్ న్యాయవాది స్వప్న (34) మోయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కేతిరెడ్డిపల్లి గ్రామంలో దారుణ హత్యకు గురయ్యారు. పోలీసుల వివరాల ప్రకారం, ఆస్తి వివాదంపై చర్చించేందుకు బుధవారం ఉదయం స్వప్న తన పొలానికి వెళ్లారు. తిరిగి వస్తుండగా, ఆమె సోదరుడు రాజు మరియు మరికొందరు కలిసి గొడ్డలితో దాడి చేయడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. న్యాయం, చట్టసవరణపై డిమాండ్ స్వప్న హత్యపై న్యాయవాదులు న్యాయసమమైన, పారదర్శక దర్యాప్తు జరిపి బాధ్యులందరికీ కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి




ఘటనలు పునరావృతం కాకుండా అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు అత్యవసరమని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని న్యాయవాదులు హెచ్చరించారు.

## మెదక్ బీఆర్ఎస్ జోరు..

మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి.



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, ఫిబ్రవరి 06(అక్షర రేఖా న్యూస్):** మెదక్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పట్టణ నాయకులతో కలిసి భారీ స్థాయిలో ప్రచారం నిర్వహించారు. మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మాదేవేందర్ రెడ్డి,మాజీ మార్కెట్ చైర్మన్ అక్కిరెడ్డి కృష్ణారెడ్డి, పట్టణ నాయకులతో కలిసి 25 వ వార్డులో బీఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థి ఖాజా సోహెల్ మొహియుద్దీన్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ... గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ప్రజలను మోసం చేయడమే ధ్యేయంగా ఆ పార్టీ పనిచేస్తోందని ధ్వజమెత్తారు. పరిపాలనను గాలికొదిలేసి రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపించారు. గతంలో జరిగిన అభివృద్ధి, రెండేళ్లలో జరిగిన అభివృద్ధిని ఆలోచించి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఖాజా సోహెల్ మొహియుద్దీన్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లను కోరారు.

## హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

– జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, ఫిబ్రవరి 06(అక్షర రేఖా న్యూస్):** హత్య కేసులో నిందితుడికి జిల్లా న్యాయస్థానం జీవిత ఖైదుతో పాటు రూ.10,000 జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు, ఐపీఎస్., గారు తెలిపారు. గడిపేద్దపూర్ గ్రామానికి చెందిన గౌరీగళ్ల యాదయ్య మద్యానికి బానిసై, ఎలాంటి ఉపాధి లేకుండా ఇంట్లోనే ఉండేవాడని, ఈ కారణంగా అతని భార్య తన ఏడు సంవత్సరాల కుమారుడిని తీసుకొని పుట్టింటికి వెళ్లిపోయిందన్నారు. ఇదిలా ఉండగా, యాదయ్య పెద్ద అన్న మొగలయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో, అతని కుమారుడు మహేష్ యాదయ్యతో కలిసి ఒకే ఇంట్లో నివసిస్తూ ఉండేవాడని పేర్కొన్నారు. యాదయ్య మరియు మహేష్ ఇద్దరూ తరచూ మద్యం సేవిస్తూ చిన్నచిన్న విషయాలకే గొడవపడుతూ ఉండేవారని తెలిపారు. తేదీ 10-08-2023న ఇద్దరూ కలిసి మద్యం సేవించి నిద్రపోయారని, అర్ధరాత్రి సమయంలో ఫోన్ విషయమై యాదయ్య మహేష్ నిద్రకు భంగం కలిగించడంతో ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుందని, ఈ క్రమంలో మహేష్ యాదయ్య యొక్క తీవ్ర గాయాలు అయ్యి మృతి చెందినట్లు వివరించారు. ఈ ఘటనపై అలాదుర్గ్ పోలీస్ స్టేషన్‌లో అప్పటి ఏఎస్ఐ దేవదాస్ కేసు నమోదు చేశారని తెలిపారు. అనంతరం అప్పటి దర్యాప్తు అధికారి జార్జ్ గారు సమగ్రంగా దర్యాప్తు నిర్వహించి కీలక సాక్ష్యాలను సేకరించగా, ప్రస్తుత ఐఓ శంకర్ గారు కోర్టులో సాక్షులను సమర్థవంతంగా ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. పూర్తి




సాక్ష్యాలను పరిశీలించిన జిల్లా న్యాయమూర్తి శ్రీమతి నీలిమ గారు నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.10,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారని జిల్లా ఎస్పీ గారు తెలిపారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాస్యూటర్ వెంకటేష్ గారు సమర్థవంతమైన వాదనలు వినిపించగా, లైసనింగ్ ఆఫీసర్ ఎఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ అర్షద్ సహకరించారని తెలిపారు. నిందితుడికి శిక్ష పడేలా కృషి చేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ గారు అభినందించారు.

## శ్యామలమ్మ అంత్యక్రియల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మర్రి నిరంజన్ రెడ్డి




**యాచారం ఫిబ్రవరి 6 అక్షర రేఖ ప్రతినిధి** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లోని జాబాల గ్రామానికి చెందిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకు లు లట్టుపల్లి శ్రీధర్ రెడ్డి నాయనమ్మ మరణించిన విషయం స్థానికుల నాయకుల ద్వారా తెలుసుకున్న టీపీసీసీ సభ్యులు ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ మర్రి నిరంజన్ రెడ్డి జాపాల గ్రామానికి విచ్చేసి భారతి పూలమానులు వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతి తెలియజేశాడు. ఈ కార్యక్రమంలో నోముల ఎంపీటీసీ జయనందం. నాయకులు ఓరుగంటి మహేష్ గౌడ్. కమలాకర్ రెడ్డి. తిరుమలరెడ్డి. జంగయ్య జాబాల గ్రామ వివిధ రాజకీయ పార్టీల నాయకులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు

## పేకాట ఆడుతున్న 5గురు అరెస్ట్.

రూ18,600 నగదు, 5మొబైల్ ఫోన్లు స్వాధీనం

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, ఫిబ్రవరి 06(అక్షర రేఖా న్యూస్):** మెదక్ జిల్లా కూల్చారం మండలం పరిధిలోని రాంపూర్ అటవీ ప్రాంతంలో పేకాట ఆడుతున్న వారిపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి నిర్వహించి 5గురిని అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు ఐపీఎస్ గారు తెలిపారు. విశ్వసనీయ సమాచారం ఆధారంగా టాస్క్ ఫోర్స్ సీఐ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాంపూర్ అటవీ ప్రాంతం లో పేకాట ఆడుతున్న వ్యక్తులపై దాడి చేశారు. ఈ దాడిలో 5గురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి రూ18.600 నగదు మరియు 5 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన వారు బోలా శేఖర్, కత శ్రీనివాస్, మస్కరి శ్రీశైలం,గుమ్మడి సురేష్, మ్యాకల యాదగిరి పోలీసులు గుర్తించారు. వారిని కూల్చారం పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని



హెచ్చరించారు. పేకాట, బెట్టింగ్ వంటి చర్యల వల్ల అనేక కుటుంబాలు నష్టపోతున్నాయని, ముఖ్యంగా యువత తప్పు మార్గాలు ఎంచుకోకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రజలు కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కోరారు.

## మాజీ మంత్రి హరీష్ రావు సమక్షంలో బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ నాయకులు,





మాజీ ప్రజా ప్రతినిధులు

పటాన్చెరు కాంగ్రెస్ కి భారీ షాక్

**పటాన్చెరు ఫిబ్రవరి 6( అక్షర రేఖ న్యూస్)** పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలు క్లీన్ స్వీప్ చేస్తామని ఈ సందర్భంగా తెలపడం జరిగిందిమున్సిపల్ ఎన్నికల వేళ పటాన్చెరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి ఊహించని షాక్ తగిలింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ ఎంపీపీలు దేవానందం, యాదగిరి యాదవ్, వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, మాజీ జెడ్పీటిసి సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, అమీన్పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్ లతో పాటు 500 మంది కార్యకర్తలు మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు నాయకత్వంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మున్సిపాలిటీలను బిఆర్ఎస్ క్లీన్ స్వీప్ చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## అభివృద్ధి కావాలా, అరాచకం కావాలా

కాంగ్రెస్ అంటే అభివృద్ధి, అరాచకం అంటే బిఆర్ఎస్, బీజేపీ..

దేశం మెచ్చేలా కాంగ్రెస్ సంక్షేమ పథకాలు.

ఎన్నికలొస్తేనే బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలకు అభివృద్ధి గుర్తుకు వస్తదా?




**జమ్మికుంట, ఫిబ్రవరి 06, అక్షర రేఖ :** ఎన్నికలు వస్తేనే బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు అభివృద్ధి గుర్తుకు రావడం, ఎన్నికల్లో ఓట్ల కోసం తప్ప అభివృద్ధి చేయాలనే తపన ఆ రెండు పార్టీలకు లేదని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం రోజున జమ్మికుంట పట్టణంలో 6, 7, 8, 9, 10, 11, 1, 2, 3, 13, 14 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించి, కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు, ప్రణవ్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అనంతరం వోడితల ప్రణవ్ మాట్లాడుతూ, హుజురాబాద్, జమ్మికుంట పట్టణ ప్రజలు ఈసారి మార్పును కోరుకుంటున్నారనీ, పదేళ్ల తర్వాత అన్ని వర్గాలకు అందుబాటులో సంక్షేమ పథకాలు అమలు చేశామని. ఇది పదేళ్లు ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎందుకు చేయలేదని విమర్శించారు. 12 ఏళ్లుగా ఎంపీ గా ఉన్న కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ 12 ఏళ్లలో తీసుకురాని నిధులు ఇప్పుడు తీసుకొస్తా అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటేయడం ద్వారా వార్డుల అభివృద్ధి జరుగుతుందని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జమ్మికుంట, హుజురాబాద్ పట్టణాలకు 15 కోట్లు నిధులు కేటాయించామని, భవిష్యత్ లో రెండు మున్సిపాలిటీలపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని. తద్వారా ముఖ్యమంత్రి,మంత్రులతో మాట్లాడి మరిన్ని నిధులు తీసుకువస్తామని తెలిపారు. కౌశిక్ రెడ్డికి లొల్లిళ్లు తప్ప అభివృద్ధిపై ధ్యాస లేదనీ, గతంలో ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు, ఇప్పుడు ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ఏ రోజు అభివృద్ధి గురించి ఆలోచించలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని వార్డుల అభ్యర్థులు, పిసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి, సాయిని రవి, గుడెపు సారంగపాణి, పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్, సీనియర్ నాయకులు, వార్డ్ కో ఆర్డినేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మధిర మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఫిబ్రవరి 6** మధిర మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డు లో తెలుగుదేశం పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రూప కి మద్దతుగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,మాజీ ఎమ్మెల్యే కోండబాల కోటేశ్వరరావు తో కలిసి ప్రచారం నిర్వహించారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను వివరించారు..చేతి గుర్తు పై ఓటు రూప ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిందని, అన్ని వ్యవస్థలు అస్తవ్యస్తం అయ్యాయని తెలిపారు.మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ రూ.8 లక్షల కోట్ల అప్పు చేయడంతో ప్రతీ నెల రూ. 6,500 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నామని,ఇలాంటి ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ.. ప్రజలకు ఇచ్చిన మాటను నిలుపుకున్నామని వివరించారు. ఇంకా చేయాల్సింది చాలా ఉందని, మున్సిపాలిటీ ఎన్నికల లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలని కోరారు. అసత్య ప్రచారం చేస్తూ..ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న బీఆర్ఎస్ నేతలకు ఈ ఎన్నికల్లోనూ ఓటుతో గుణపాఠం చెప్పాలని అన్నారు...

## వైరా నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఫిబ్రవరి 6** సమావేశంలో పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల జిల్లా నాయకులతో ప్రతి వార్డుకు ఇన్చార్జిల నియామకం కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించాలి బి ఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కాంగ్రెస్ ప్రభుత్వం పై బాకీ కార్డుల పేరుతో చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలి గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రాన్ని అప్పులు రాష్ట్రంగా మార్చారు మున్సిపల్ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతాం మున్సిపాలిటీ పై కాంగ్రెస్ జెండా ఎగరేయడం ఖాయం డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ

## భూ సేకరణ వెంటనే ఆపాలి సర్పంచ్ పొలం రమాదేవి



**యాచారం ఫిబ్రవరి 6 అక్షర రేఖ ప్రతినిధి** రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని మొండి గౌరెల్లి గ్రామంలో భూసేకరణ కు వ్యతిరేకంగా గ్రామ సర్పంచ్ కులాన్ రమాదేవి మల్లారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అన్ని రాజకీయ పార్టీల అఖిలపక్ష సమావేశంలో బాలు అన్న గీత పార్టీ నాయకులు సూచనలు సలహాలు తీసుకున్న తర్వాత అన్ని రాజకీయ పార్టీల నాయకుల తో గ్రామస్తుల ముందు రా సర్పంచ్ పొలం రమాదేవి మల్లారెడ్డి మాట్లాడుతూ 1) ఎకరానికి 60 లక్షలు. 2) ఎకరానికి ఒక ఫ్లాట్. 3) ఇంటికి ఒక్కఉద్యోగం ఇస్తేనే భూములు ఇస్తామని లేకుంటే నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని ఇదే విషయంపై రేపు గ్రామస్తులతో కలిసి తాసిల్దార్ అయ్యప్ప ఎండి ఓ అనంతరెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి పత్రం ఇస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బడే కుమార్ వార్డు మెంబర్స్ మాజీ ప్రజాప్రతినిధులు అన్ని రాజకీయ పార్టీల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

# గంజాయి స్మగ్లర్ల దాడిలో మృతి చెందిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్యకు జిల్లా లో ఘన నివాళులు

**ఝాజుా జ్యోతి కిరణ్ ఆధ్వర్యంలో సంతాప సభ అక్షరారేఖ..** కోమరంభీమ్ అసిఫాబాద్ జిల్లా... నిజామాబాద్ లో గంజాయి స్మగ్లర్ల దాడిలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య మృతి పట్ల గూడూరు ఎక్సైజ్ శాఖ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది.... ఈ సందర్భంగా జిల్లా ఎక్సైజ్ అధికారి జ్యోతి కిరణ్ ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయ ఆవరణలో సౌమ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జిల్లా ఎక్సైజ్ అధికారి జ్యోతి కిరణ్ మాట్లాడుతూ, "సౌమ్య విధి పట్ల చూపిన అంకితభావం ప్రతి ఎక్సైజ్ సిబ్బందికి స్ఫూర్తిదాయకం. గంజాయి వంటి అక్రమ కార్యకలాపాలపై పోరాటంలో ప్రాణత్యాగం చేసిన సౌమ్య కుటుంబానికి ప్రభుత్వం సంపూర్ణ అండగా నిలవాలి" అని పేర్కొన్నారు. అలాగే గంజాయి స్మగ్లింగ్ నిర్మూలనకు ఎక్సైజ్ శాఖ



కట్టుదిట్టమైన చర్యలు చేపడుతోందని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా మరింత అప్రమత్తతతో పని చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది, అధికారులు పాల్గొని సౌమ్యకు నివాళులర్పించారు.

## ఇబ్రహీంపట్నం అభివృద్ధి కాంగ్రెస్ తో నే సాధ్యం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి



**యాచారం ఫిబ్రవరి 6 అక్షర రేఖ ప్రతినిధి** సీతారాంపేటలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ప్రచారం కాంగ్రెస్ పార్టీ కేకుల కమలాకర్ రెడ్డి మద్దతుగా ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే రంగన్న. ప్రజలకు వారికి ఎమ్మెల్యే రంగారెడ్డి నిజాంపేట అభివృద్ధి చెందాలంటే యువకుడు కమలాకర్ గెలిపించండి బి ఆర్ఎస్ పార్టీకి అభ్యర్థిగా లేరు చైర్మన్ ఎలా గెలుస్తారు ఎన్నికల ప్రచారంలో ప్రజలు పాల్గొనకుండా ఓటర్లను దాచిపెట్టడం సిగ్గుచేటు నిర్బంధంతో ప్రజల తీర్పును మార్చ లేరు ప్రజలను దాచి పెట్టొచ్చు కానీ ప్రజల మనసులో ఉన్న కాంగ్రెస్ పార్టీపై ప్రేమను దాచి పెట్టలేదు. సీతారాంపేటలో ప్రభుత్వ భూమిలో పేద ప్రజలకు ఇండ్ల పట్టాలు ఇస్తాను ఈ ఊరిలో ఒక్క పింకేతిల్లు కూడా ఉండకూడదు అందరికీ ఇందూరమ్మ ఇండ్లు ఇస్తాను కుల సంఘాలకు స్మశాన వాటికను ఇస్తాను అధికార పార్టీ అభ్యర్థి గెలిపిస్తే సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతాయి అని అన్నారు అధికారం లేదు వారికి ఓటు వేసి ఉడదా చేసుకోవచ్చు వారికి ఓటు వేస్తే మీ గ్రామ అభివృద్ధి కోసం ఎవరి దగ్గరికి వెళ్తారో ఒక్కసారి ఆలోచించండి కమలాకర్ ను గెలిపిస్తే సీతారాంపేటకు కావాల్సిన నిధులను కేటాయించి అభివృద్ధి చేయిస్తాను చేసి చూపిస్తాను పదిహేను సంవత్సరాలుగా జరగని అభివృద్ధి నీ కేవలం రెండు సంవత్సరాల్లో చేసి చూపిస్తా నని అన్నారు ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి

## మున్సిపల్ పోరులో హామీల బాండ్ పేపర్

**సొంత డబ్బుతో సంక్షేమ పథకాలకు అభ్యర్థి హామీ**

**పెళ్లికి రూ.25 వేలు, ఆడపిల్ల పుడితే రూ.10 వేలు అందిస్తానని వెల్లడి**

**బాండ్ పేపర్ తో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం**

**హైదరాబాద్ :** తెలంగాణలో మున్సిపల్ పోరు రసవత్తరంగా మారింది. ఇప్పటికే నామినేషన్ల ప్రక్రియ ముగియగా.. బరిలో నిలిచిన అభ్యర్థులు ఓటర్లను ఆకట్టుకోవడానికి వినూత్నంగా ప్రచారం చేస్తున్నారు. కార్పొరేటర్ గా గెలిపిస్తే ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తామని హామీ ఇస్తున్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపల్ పోరులో నిలిచిన ఓ అభ్యర్థి తనను గెలిపిస్తే సొంత డబ్బుతో సంక్షేమ కార్యక్రమాలు చేపడతానని హామీ ఇచ్చారు. తన హామీలను బాండ్ పేపర్ పై రాసిచ్చారు. ఆ బాండ్ పేపర్ తో ఇంటింటికీ తిరుగుతూ తనకు ఓటేయాలంటూ ప్రచారం చేస్తున్నారు. సుల్తానాబాద్ మున్సిపాలిటీ 9వ వార్డు నుంచి ఆల్ ఇండియా ఫ్వార్వర్డ్ బ్లాక్ పార్టీ తరఫున గొట్టం మహేశ్ పోటీ చేస్తున్నారు. తనను గెలిపిస్తే చేపట్టబోయే పనులు, వార్డు ప్రజల సంక్షేమం కోసం అమలు చేయబోయే పథకాలను మహేశ్ ఓ బాండ్ పేపర్ పై రాసి మరీ విడుదల చేశారు. వార్డులో పెళ్లి చేసుకునే యువతులకు రూ.25,016 కానుక, ఆడపిల్ల పుడితే రూ.10,016, మగ పిల్లాడు పుడితే రూ.5,016 అందిస్తానని చెప్పారు. ఈ హామీలను అమలు చేయలేకపోతే కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తానని బాండ్ పేపర్ లో పేర్కొన్నారు.

## మీట్ యూవర్ సీపీ కార్యక్రమాన్ని ప్రారంభించిన సజ్జనార్

**హైదరాబాద్ :** ప్రజలకు, పోలీసులకు మధ్య సంబంధాలు బలోపేతం చేసే దిశగా హైదరాబాద్ నగర పోలీసులు మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నగరవాసులు తమ సమస్యలు, ఫిర్యాదులు, సూచనలను నేరుగా కమిషనర్కే తెలియజేసేందుకు వీలుగా 'మీట్ యువర్ సీపీ' కార్యక్రమాన్ని ప్రారంభించారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ ఈ కొత్త కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారు. దీని ద్వారా ఎలాంటి ముందస్తు అపాయింట్మెంట్ అవసరం లేకుండానే ప్రజలు ఆయన్ను

## బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం జోరుగా

**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్ అక్షర రేఖ న్యూస్ 5 . 2.26**
ఈ మెదక్ బల్దియా ఎన్నికల నేపథ్యంలో 22వ వార్డులో భారతీయ జనతా పార్టీ నుండి బరిలో దిగిన పుల్లం చెరువు ప్రభాకర్ గారి ప్రచార పర్వం వార్డు వీధుల గుండా ముమ్మరంగా కొనసాగింది. ప్రచార కార్యక్రమాల అనంతరం మీడియాను ఉద్దేశించి బిజెపి నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ టిఆర్ఎస్ రెండు ఒకటేనని ఆత్మ పరమాత్మ లాగా రాష్ట్ర ప్రజలను ఇప్పటివరకు మోసం చేశారని ఇప్పుడు మున్సిపాలిటీలో ఉన్న నగరవాసులను కూడా మోసం చేస్తున్నారని 10 సంవత్సరాల పాలనలో టిఆర్ఎస్ గాని 15 నెలల పాలనలో కాంగ్రెస్ గాని మెదక్ మున్సిపాలిటీకి చేసిన మేలు ఏమీ లేదని ఇంతవరకు మెదక్ పట్టణం వెనుకబాటుకు ఈ రెండు పార్టీలే కారణమని మొత్తం తెలంగాణ రాష్ట్రంలోనే అభివృద్ధిలో శూన్యం దిశగా మెదక్ పట్టణాన్ని తీసుకురావడంలో ఈ రెండు పార్టీలు కీలకంగా వ్యవహరించారని అభివృద్ధి జరగాలంటే బిజెపి అధికారంలోకి రావడం ఒక్కటే మార్గమని పేర్కొన్నారు. కౌన్సిలర్ అభ్యర్థి ప్రభాకర్ గారు మాట్లాడుతూ ఒక్క పర్యాయం తనకు అవకాశం ఇస్తే నరేంద్ర మోడీ గారి ఆశయాలతో మెదక్ 22వ వార్డులో అభివృద్ధి అంటే ఏమిటో నిరూపిస్తానని బిజెపి నాయకులు అంటే నిస్వార్థానికి నిదర్శమని దయచేసి ఓటర్లు అందరూ విజ్ఞతతో ఆలోచించి తనకు అవకాశం ఇచ్చి గెలిపించాలని వేడుకున్నారు. ప్రచారానికి విచ్చేసిన నాయకులు మాట్లాడుతూ ఇప్పటివరకు గ్రామపంచాయతీలలో గాని మున్సిపాలిటీలలో గాని నిధులు కేవలం భారతీయ జనతా పార్టీ ఎన్డీఏ ప్రభుత్వం నుండి వచ్చిన నిధులు మాత్రమే ఉన్నాయి తప్ప గత టిఆర్ఎస్ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాల నుండి చిల్లి గవ్వ కూడా రాలేదని తద్వారా మున్సిపాలిటీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని నరేంద్ర మోడీ గారు మున్సిపాలిటీలను గ్రామపంచాయతీలను సమంగా చూస్తూ ప్రతి వార్డుకు నిధులను నేరుగా మునిసిపాలిటీలో జమ



చేయడం జరుగుతుందని వాటి ద్వారానే ఇప్పుడు జరుగుతున్నటువంటి అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని కావున ఓటర్లందరూ ఆలోచించి బిజెపి తరపున బరిలో దిగిన కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా నిలిచి ఓటు వేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల పార్టీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి నల్లాల విజయ్ కల్కి నాగరాజ్ మల్లెం నారాయణ లోకేష్ నాగభూషణం గౌస్ జగదీష్ బాబు కుల్ల నర్సింలు అంట కుల్ల నర్సింలు మడిషెడ్ రాజుస్త్రజ కిషన్ నర్సింలు బంటి మహిళా మోర్చా నాయకురాళ్లు శశిరేఖ కేతమ్మ శరణ్య అక్షయ సరేనా మరియు కార్యకర్తలు 22వ వార్డు ఓటర్లు పాల్గొనడం జరిగింది.

## నగర పాలక సంస్థ విధులను పకడ్బందీగా నిర్వహించాలి..

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు
నగరంలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ నిర్వహణ
ప్రణాళిక తయారు చేయాలి
చెత్త రవాణా వాహనాలకు జిపిఎస్, ఫ్యూయల్ సెన్సార్ ఏర్పాటు
సిసి రోడ్ల, డ్రైయిన్ లను 100 శాతం గ్రౌండ్ చేయాలి
ఆస్తి పన్ను చెల్లించని భవనాలపై రెవెన్యూ రికవరీ యాక్ట్ చట్టం ప్రకారం చర్యలు
4 వారాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులు పూర్తి చేయాలి
ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పనితీరు పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, జిల్లా బ్యూరో అక్ష రేఖా న్యూస్ ఫిబ్రవరి- 06:** నగరపాలక సంస్థ సిబ్బంది తమ విధులను పకడ్బందీగా నిర్వహించాలని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి హెచ్చరించారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశం మందిరంలో ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పని తీరుపై సంబంధిత అధికారులతో శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నగరంలో పారిశుద్ధ్యం మరింత మెరుగు పడాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ కారణంగా కొంత మేర మంచి ఫలితాలు వచ్చాయని, మరొకసారి ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో ప్రత్యేక పారిశుద్ధ్య నిర్వహణకు ప్రణాళిక తయారు చేయాలన్నారు. ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ లో భాగంగా నగరంలో కనీసం 1000 ఓపెన్ ప్లాట్ లను గుర్తించి అక్కడ పిచ్చి మొక్కలు తొలగించాలని, చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో మీడియన్ లను రెగ్యులర్ గా క్లీన్ చేయాలని, డస్ట్ ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. నగరంలో బ్రిడ్జి మీద ప్రచార హోర్డింగులు, పోస్టర్ లు అనుమతి లేకుండా పెట్టడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. బహిరంగ ప్రదేశాల్లో అనుమతి లేకుండా ఉన్న హోర్డింగులు, పోస్టర్లను తొలగించాలని, మరొకసారి అనుమతి లేకుండా పబ్లిక్ ప్రదేశాలలో పోస్టర్లు అతికిస్తే భారీ జరిమానాలు విధించడంతో పాటు కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. నగరపాలక సంస్థలో నూతనంగా కొనుగోలు చేస్తున్న 4 వాహనాలు త్వరగా డెలీవరి వచ్చేలా చూడాలని అన్నారు. నగరంలో ప్రధాన రోడ్లలో డస్ట్ ఇబ్బంది లేకుండా, పేవ్ మెంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో మంజూరైన సిసి రోడ్ల, డ్రైయిన్ లను పూర్తి స్థాయిలో గ్రౌండ్ అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. సిసి రోడ్ల నిర్మాణం త్వరగా నాణ్యతతో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని, పనుల పర్యవేక్షణకు డాష్ బోర్డు ఏర్పాటు చేయాలని, ఎఫ్.ఎస్.టీ.పి. మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. అభివృద్ధి పనులలో ఎటువంటి నిర్లక్ష్యం చేయవద్దని, పనుల పురోగతిపై ప్రతివారం నివేదిక అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మార్చి మొదటి వారం నాటికి ఫుట్ పాత్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. నగరంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం పన్ను వసూలు కేవలం 32 శాతం మాత్రమే ఉందని, నోటీస్ లు జారీ చేసినప్పటికీ ఆస్తి పన్ను చెల్లించకపోతే వెంటనే సంబంధిత భవనాలపై రెవెన్యూ రికవరీ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకొని సీజ్ చేయాలన్నారు. నగరంలో డిఫాల్టర్ లను గుర్తించి వారికి వాటర్ సప్లై కట్ చేయాలని, ఇండ్లను, భవనాలను సీజ్ చేయాలని, ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ఈ కార్యక్రమం అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. వాణిజ్య సముదాయాల ఆస్తిపన్ను వసూలు కూడా 33 శాతం మాత్రమే ఉందని, పన్ను కట్టని వ్యాపారస్తుల ట్రేడ్ లైసెన్సులు వెంటనే రద్దుచేయాలని కలెక్టర్ ఆదేశించారు. మున్సిపాలిటీకి ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆన్నారు. నగరంలో అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని అన్నారు. నగరానికి త్రాగునీటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. అమృత్ 2.0 పథకం క్రింద చేపట్టిన త్రాగునీటి సరఫరా పనులు సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న మోటార్ లలో అవసరమైన మరమ్మత్తులు చేస్తే విద్యుత్ బిల్లులు తగ్గుతాయని, ఈ పనులను 3 వారాల్లో పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఖమ్మం మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, సహాయ మునిసిపల్ కమీషనర్ అనిల్ కుమార్, మునిసిపల్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, శానిటేషన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలి



**యాచారం ఫిబ్రవరి 6 అక్షర రేఖ ప్రతినిధి** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ ఎన్నికల్లో మూడో వార్డులో బిఆర్ఎస్ పార్టీ తరపున కౌన్సిలర్ గా పోటీ చేసిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి . క్యామ మల్లేష్ పిలుపునిచ్చారు హనుమాన్ టెంపుల్ వద్ద హోటల్ రన్ ఉద్దేశించి వారు మాట్లాడారు 1 .2.3.4 వార్డ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు తాళ్ల వెంకటేష్ గౌడ్ ను గెలిపించాలని కోరుతూ నాలుగవ రోజు ఆయన సతీమణి ప్రేమలతో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించి కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని ఓట్లను మరీ మరీ కోరడం జరిగింది మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మేడిపల్లి మాజీ ఎంపీటీసీ సహకార సంఘం డైరెక్టర్ స్వరూప తదితరులు పాల్గొన్నారు


## సంక్షేమ వసతి గృహాలను అత్యుత్తమంగా తీర్చిదిద్దాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలి

**: కలెక్టర్ రాహుల్ రాజ్**



**మెదక్ జిల్లా ప్రతినిధి వెంకటేష్, ఫిబ్రవరి 06(అక్షర రేఖా న్యూస్):** శుక్రవారం మెదక్ జిల్లా కేంద్రంలో సంక్షేమ బాలుర వసతి గృహాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహాల్లో గదులను, వంటలను , మరుగుదొడ్లను పరిశీలించారు. విద్యా బోధన, హాస్టల్ పరిశుభ్రతకు తీసుకుంటున్న చర్యల గురుంచి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పదవ తరగతి విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని, వసతి గృహాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

## భూ సేకరణ వెంటనే ఆపాలి సర్పంచ్ పాలం రమాదేవి



**యాచారం ఫిబ్రవరి 6 అక్షర రేఖ ప్రతినిధి** రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని మొండి గౌరెల్లి గ్రామంలో భూసేకరణ కు వ్యతిరేకంగా గ్రామ సర్పంచ్ కులాన్ రమాదేవి మల్లారెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న అన్ని రాజకీయ పార్టీల అఖిలపక్ష సమావేశంలో ఢబాలు అన్న గీత పార్టీ నాయకులు సూచనలు సలహాలు తీసుకున్న తర్వాత అన్ని రాజకీయ పార్టీల నాయకుల తో గ్రామస్తుల ముందు రా సర్పంచ్ పొలం రమాదేవి మల్లారెడ్డి మాట్లాడుతూ 1) ఎకరానికి 60 లక్షలు.2) ఎకరానికి ఒక ఫ్లాట్.3) ఇంటికి ఒక్కఉద్యోగం ఇస్తేనే భూములు ఇస్తామని లేకుంటే నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని ఇదే విషయంపై రేపు గ్రామస్తులతో కలిసి తాసిల్దార్ అయ్యప్ప ఎండి ఓ అనంతరెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి పత్రం ఇస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బడే కుమార్ వార్డు మెంబర్స్ మాజీ ప్రజాప్రతినిధులు అన్ని రాజకీయ పార్టీల నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు

## హుస్నాబాద్‌లో అభివృద్ధి జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేయండి

**మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**

**హుస్నాబాద్ :** హుస్నాబాద్ పట్టణంలో అభివృద్ధి పరుగు లెత్తాలంటే టీఆర్ఎస్ అభ్యర్థుల కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిం చాలని ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హుస్నాబాద్ పట్టణంలోని 6, 7, 8, 18, 19 వార్డుల్లో ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకసారి కాంగ్రెస్ పార్టీని నమ్మి దేవుడు లాంటి కెసిఆర్ ను దూరం చేసుకున్నామని, మరోసారి వాళ్ళ గారడి మాటలు నమ్మి మోసపోవద్దని ఓటర్లకు పిలుపునిచ్చారు. గారడీ మాటలు, మోసం చేయడంలో అక్కడ సీఎం రేవంత్ రెడ్డి ఇక్కడ మంత్రి పొన్నం ప్రభాకర్ ముందుంటారని అన్నారు. ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని అధికారంలోకి వచ్చాక మొండిచూయి చూపించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దేని అన్నారు. బాగా అభివృద్ధి చేస్తే పొన్నం ఇంటింటికి తిరిగి ఓట్లు ఎందుకు అడుగుతున్నాడని ప్రశ్నించారు. అభివృద్ధి జరిగితే ప్రజలే ఓట్లే వేస్తారు కదా అని అన్నారు. మంత్రి పొన్నంకు మాటలు తప్ప పనులు చేయడం చేతకాదు అన్నారు. ఎదుటివాళ్లను బురిడీ కొట్టించి ప్రయోజనం పొందడమే ఆయన లక్ష్యం అని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మాటతప్పిన కాంగ్రెస్కు బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఓట్ల కోసం వచ్చే కాంగ్రెస్ నాయకులను నెలకు రూ.2500లు, తులం బంగారం,స్కూటీల గురించి అడిగి నిలదీయాలని అన్నారు. హుస్నాబాద్ పట్టణంలో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలిచి మున్సిపల్ను కైవసం చేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వంతో కొట్లాడి ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ను కొట్టే దెబ్బకు 6 గ్యారంటీలు మొత్తం అమలు కావాలన్నారు. మంత్రి పొన్నం చెప్పే అబద్దాల కోరు మాటలను నమ్మి మోసపోవద్దని బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి హుస్నాబాద్ అభివృద్ధికి బాటలు వేయాలని వారు ప్రజలను కోరారు.


# గోదావరి జలాలను అడ్డుపెట్టుకుని..
# తెలంగాణను కొల్లగొట్టారు

-మొదటిపేజీ తరువాయి
అడుగుతున్నా. మీ పక్కన ఉన్న కిషన్‌రెడ్డి ఎవరయ్యా? ఆయన కల్వకుంట్ల కిషన్‌రావుగా మారారు. కేసీఆర్‌కు దత్తపుత్రుడిలా వ్యవహరిస్తున్నారు. కేసీఆర్‌కు ఊడిగం చేయడం మానుకుని.. కిషన్‌రెడ్డి జనజీవన స్రవంతిలో కలవాలి.

**మనోడు కార్పొరేటరుగా గెలవాలి**
యువకులను ఒక్కటే అడుగుతున్నా. భారాస–భాజపాలకు ఓట్లు వేసి కాంగ్రెస్ నేతలను అభివృద్ధి చేయమంటే ఎలా? నేను నిధులు ఇవ్వాలంటే కౌన్సిలర్లు, కార్పొరేటర్లు మనవాళ్లు ఉండాలి కదా.. ఎమ్మెల్యేలు, మంత్రుల సహకారంతో అభివృద్ధి పనులు చేయాలంటే మనవాళ్లు ఉండాలి. మన బస్తీ కాలనీలో సౌకర్యాలు కలగాలంటే మనోడు కార్పొరేటరుగా గెలవాలి.

**అవును.. నేను రేవంతుద్దీన్‌నే..**
భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావుకు చెబుతున్నా. బలహీనవర్గాల కులగణన చేయించినందుకు సంతోషంతో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ నన్ను రేవంత్‌గౌడ్ అన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారా ఆ కులాలకు న్యాయం చేసినప్పుడు మా సహచర మంత్రి రాజనర్సింహ ఆనందంతో నన్ను రేవంత్ మాదిగ అన్నారు. మొదటిసారిగా మంత్రి వాకిటి శ్రీహరిని మంత్రివర్గంలోకి తీసుకున్నప్పుడు రేవంత్ ముదిరాజ్ అన్నారు. హైదరాబాద్‌లో సదర్ వేడుకలు నిర్వహించినందుకు నన్ను రేవంత్ యాదవ్ అని ప్రశంసించారు. మూసీ నది పరీవాహక ప్రాంతంలో స్వర్ణ దేవాలయాన్ని నిర్మిస్తుంటే.. సిక్కు సోదరులు సర్దార్ రేవంత్‌సింగ్ అన్నారు. ముస్లింలకున్న 4 శాతం రిజర్వేషన్‌ను కాపాడడంతో పాటు.. ఎమ్మెల్యే కాకున్నా అజారుద్దీన్‌ను మంత్రిని చేశాం. మేం ముస్లింల హక్కులు కాపాడుతున్నాం. ఈ కారణంగా రామచందర్‌రావు నన్ను రేవంతుద్దీన్ అన్నా.. నాకు సమస్య లేదు. అన్ని కులాలను సమన్వయం చేసుకుంటూ రాష్ట్రాన్ని నంబర్‌వన్ స్థానంలో ఉంచడానికే ప్రజలు నాకు అధికారం ఇచ్చారు.

**పదేళ్లలో కేసీఆర్ రేషన్‌కార్డులే ఇవ్వలేదు..**
పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ ఒక్కసారి కూడా రేషన్‌కార్డులివ్వలేదు. మేం వచ్చాక.. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో రేషన్ కార్డులు మంజూరు చేసి.. 3.12 కోట్ల మందికి సన్నబియ్యం ఇస్తున్నాం. కేసీఆర్ దొడ్డు బియ్యం ఇస్తే లబ్ధిదారులు వాటిని బర్రెలకు పెట్టేవాళ్లు.





మా హయాంలో 50 లక్షల మంది పేదలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ఇస్తున్నాం. మహిళలు పుట్టింటికి, రాములవారి గుడికి రూపాయి ఖర్చు లేకుండా వెళ్తున్నారు. 1000 బస్సులను మహిళలకు ఇచ్చి వారిని యజమానులను చేశాం. హైదరాబాద్‌లోని శిల్పారామంలో మహిళలు 150 దుకాణాలు ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. 70 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చాం. కేసీఆర్‌కు అనుమానం ఉంటే ఫాంహౌస్ నుంచి ఎల్‌బీ స్టేడియానికి వచ్చి లెక్కపెట్టుకోవచ్చు. ఉద్యోగాల లెక్కలో ఒక్క తలకాయ తగ్గినా.. నా తల తీసుకుంటా” అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.

**అభివృద్ధి పనులకు శంకుస్థాపన**
అంతకు ముందు సీఎం.. మూడు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, తెలంగాణ విశ్వవిద్యాలయంలో.. ఆడిటోరియం, పరిపాలన భవనం, ఇండోర్ స్టేడియం తదితరాలకు శంకుస్థాపన చేశారు. స్వయం సహాయక సంఘాలకు రూ.200 కోట్ల రుణాలు పంపిణీ చేశారు. ఇటీవల నిజామాబాద్‌లో గంజాయి స్మగ్లర్ల కారు దాడిలో మృతి చెందిన కానిస్టేబుల్ సౌమ్య కుటుంబసభ్యులకు, దొంగ రియాజ్ చేతిలో హత్యకు గురైన కానిస్టేబుల్ ప్రమోద్ కుటుంబసభ్యులకు రూ.కోటి చొప్పున ఎక్స్‌గ్రేషియా చెక్కులను ముఖ్యమంత్రి అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్‌రెడ్డి, షబ్బీర్ అలీ, నిజామాబాద్ గ్రామీణ ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఆర్మూర్ భాజపా ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ నర్సారెడ్డి, ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహేర్‌బిన్ అందాన్, డీసీసీ అధ్యక్షుడు నగేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం సీఎం నగరపాలక సంస్థ, పురపాలిక బరిలో ఉన్న అభ్యర్థులకు దిశానిర్దేశం చేశారు.

**మాది విక్టరీ జోడీ**
‘2023లో పీసీసీ అధ్యక్షుడిగా నేను, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా మహేశ్‌కుమార్ పనిచేసి అధికారంలోకి వచ్చాం. 2004, 2009లలో ధర్మపురి శ్రీనివాస్ పీసీసీ అధ్యక్షుడిగా ఉండి, వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో కలిసి పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారు. ఆ విధంగానే 2029లో మహేశ్‌గౌడ్, నేను అధికారంలోకి తీసుకువచ్చే బాధ్యత తీసుకుంటాం’ అని సీఎం తెలిపారు.

# ఇక ఆర్‌ఆర్‌ఆర్ 161 ఏఏ

హైదరాబాద్:
రీజినల్ రింగురోడ్డు ఉత్తర భాగం పనులు ప్రారంభించే దిశగా కేంద్ర ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఇందులో భాగంగా ఆ రోడ్డుకు జాతీయ రహదారి నంబరును కేటాయించింది. 161ఏఏ నంబరును కేటాయిస్తూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఇప్పటికే టెండర్లు పిలిచినప్పటికీ, ఆ తర్వాత రోడ్డును నాలుగు వరుసలకే కుదించడంతోపాటు కొన్ని మార్పులు చేయటంతో అందులో జాప్యం జరిగింది. టెండర్ల ఫైనాన్షియల్ బిడ్‌ను తెరవాలంటే రోడ్డుకు జాతీయ నంబరు వచ్చి ఉండాలి. ఇప్పుడు ఆ అవాంతరం కూడా తొలగింది. దీంతో ఇక టెండర్లు ఓపెన్ చేసి పనులు ప్రారంభించటమే తరువాయి.




**ఆ రోడ్డు నంబరు దీనికి...**
ప్రస్తుతం సంగారెడ్డి నుంచి తూప్రాన్, గజ్వేల్, భువనగిరి మీదుగా చౌటుప్పల్ వరకు ఉన్న జాతీయ రహదారికి 161ఏఏ నంబరు ఉంది. రీజినల్ రింగు రోడ్డు ఉత్తర భాగం కూడా దానికి సమాంతరంగా సంగారెడ్డి నుంచి చౌటుప్పల్ వరకు నిర్మించనున్న విషయం తెలిసిందే. రీ జినల్ రింగురోడ్డు జాతీయ రహదారిగా రూపొందనున్నందున, అదే మార్గంలో మరో జాతీయ రహదారి అవసరం లేదు. దీంతో సంగారెడ్డి నుంచి చౌటుప్పల్ వరకు ఉన్న ప్ర స్తుత రోడ్డుకు జాతీయ రహదారి హోదా తొలగించి దాన్ని రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణలోకి తిప్పి పంపనున్నారు. దీంతో దానికి ఉన్న 161 ఏఏ జాతీయ రహదారి నంబరును రీజి నల్ రింగురోడ్డు ఉత్తర భాగానికి కేటాయించారు. సంగారెడ్డి నుంచి చౌటుప్పల్ వరకు ఉన్న ప్రస్తుత జాతీయ రహ దారి ఇక రాష్ట్ర రహదారిగా మారుతుంది. రీజినల్ రింగురోడ్డు ప్రతిపాదన వచ్చినప్పుడు సంగారెడ్డి, చౌ టుప్పల్ రోడ్డును అందులో భాగంగా అభివృద్ధి చేయాలని భావించారు. పూర్తి కొత్త రోడ్డు(గ్రీన్‌ఫీల్డ్)గా కాకుండా బ్రౌన్‌ఫీల్డ్ రోడ్డుగానే దాన్ని నిర్మించాలన్నది తొలి ఆలో చన. తర్వాత దాన్ని ఎక్స్‌ప్రెస్‌వే స్థాయిలో నిర్మించాలని నిర్ణయించారు. అప్పుడు అది పూర్తి యాక్సెస్ కంట్రోల్డ్ పద్ధతిలో ఉండాల్సి ఉంటుంది.
పట్టణాల మీదుగా కొన సాగుతున్న ప్రస్తుత రోడ్డు అందుకు సరిపోదు. దీంతో దాన్ని రీజినల్ రింగురోడ్డుగా మార్చాలన్న ఆలోచనను విరమించుకున్నారు. సంగారెడ్డి సమీపంలోని గిర్మాపూర్ గ్రామం వద్ద ఎన్‌హెచ్65 నుంచి ఉత్తర రింగు మొదలై, అదే ఎన్‌హెచ్65 మీదే ఉన్న చౌటుప్పల్ సమీపంలోని తంగేడుపల్లి వరకు కొనసాగుతుంది. మహారాష్ట్రలోని అకో లా నుంచి సంగారెడ్డి వరకు ఉన్న జాతీయ రహదారికి 181 నంబరు ఉంది. అక్కడి నుంచే రీజినల్ రింగురోడ్డు మొదలు కానున్నందున అదే నంబరును కొన సాగిస్తున్నారు.
సాధారణంగా ఇలాంటి అనుసంధాన రోడ్డు నంబరుకు ఏ అన్న ఆంగ్ల అక్షరాన్ని జోడిస్తారు. కానీ, ఇప్పటికే మహారాష్ట్రలోని అకోట్ నుంచి బీదర్ వరకు ఉన్న జాతీయ రహదారికి 161ఏ కొనసాగుతోంది. దీంతో కొత్త రోడ్డుకు 161ఏఏ ఖరారు చేశారు. కేంద్ర రహదారుల శాఖ అధీనంలోని జాతీయరోడ్ల వరసలో ఈ కొత్త రోడ్డు 402వదిగా గెజిట్‌లో చూపారు.

**ఈ నెలలోనే పీపీపీఏసీ భేటీ... రోడ్డు నిర్మాణానికి ఆమోదం...**
ఇప్పటికే కేంద్ర జాతీయ రహదారుల శాఖ కార్యదర్శి స్థాయిలో రీజినల్ రింగురోడ్డు ఉత్తర భాగానికి ఆమో దం లభించింది. దీనికి నిధులు విడుదల కావాలంటే, కేంద్ర ఆర్థిక శాఖ అధీనంలోని పబ్లిక్ ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ అప్రైజల్ కమిటీ (పీపీపీఏసీ)ఆమోదం అవసరం. ఈ నెలాఖరుకు ఆ సమావేశం ఉంటుందని సమాచారం. రోడ్డు నంబరు కూడా కేటాయించినందున ఇక టెండర్లు తెరిచేందుకు పీపీపీఏసీ ఆమో దముద్ర వేయనుంది. దీంతో నిర్మాణ సంస్థతో ఒప్పందానికి మార్గం సుగమమవుతుంది. ఆగస్టు నుంచి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించే వీలుంది.

## నల్గొండ..ఎవరికి అండ?

నల్గొండ
నల్గొండగా మారిన నీలగిరి ఉద్యమాలకు ఊపిరి.. ధిక్కార ధ్వనులకు అస్తిత్వ ప్రతీక. 1951లో 8 వార్డులతో పురపాలక సంస్థగా ఏర్పడిన నల్గొండ క్రమక్రమంగా 48 వార్డులతో గ్రేడ్–1 పురపాలక సంఘమైంది. 2026 జనవరి 14న రాష్ట్ర ప్రభుత్వం దీన్ని నగరపాలిక సంస్థగా మార్చింది. 48 వార్డులు డివిజన్లు అయ్యాయి. తొలిసారి మేయర్ జనరల్ మహిళకు రిజర్వయింది. నల్గొండ పురపాలికకు 1953 నుంచి 2020 వరకు 13 సార్లు ఎన్నికలయ్యాయి. 8 సార్లు కాంగ్రెస్, భాజపా రెండుసార్లు, తెదేపా రెండుసార్లు, భారాస ఒకసారి ఛైర్మన్ పీఠాలు గెలుచుకున్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి వెంకట నర్సింహారావు తొలి ఛైర్మన్‌గా గెలిచారు. 2020–24 వరకు మందడి సైదిరెడ్డి(భారాస) ఉండగా అతనిపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు.అప్పటి నుంచి 2024–25 వరకు బుర్రి శ్రీనివాస్‌రెడ్డి(కాంగ్రెస్) ఛైర్మన్‌గా వ్యవహరించారు. ప్రస్తుతం అతని సతీమణి బుర్రి చైతన్యరెడ్డిని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మేయర్ అభ్యర్థిగా ప్రకటించారు.

**పార్టీల బలాలు.. బలహీనతలు**
ప్రధాన పార్టీలన్నీ నల్గొండ తొలి మేయర్ పీఠంపై గురి పెట్టాయి. కాంగ్రెస్ పార్టీ ఒంటరిగా 48 డివిజన్లలో పోటీ చేస్తోంది. భారాస–47, భాజపా–45, జనసేన–9, మజ్లిస్–8, బీఎస్పీ–2, సీపీఐ(ఎం)–1, ఎఐఎఫ్‌బీ (ఫార్వర్డ్ బ్లాక్)–9, ఇతరులు –52 మంది కలిపి 221 మంది పోటీ చేస్తున్నారు.

## మూడు వారాల్లో తేల్చాల్సిందే!



-మొదటిపేజీ తరువాయి
వినిపించారు. ‘అనర్హత పిటిషన్లపై విచారణ ప్రక్రియ ఇప్పటికే కొనసాగుతోంది. పెండింగ్‌లో ఉన్న మొత్తం పిటిషన్లలో ఒకదానిపై ఇప్పటికే నిర్ణయం తీసుకున్నాం. మిగిలిన రెండు పిటిషన్లు కూడా విచారణలో ఉన్నాయి. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల హడావుడి ఉండటం వల్ల స్పీకర్ కొంత సమయం కోరాల్సి వచ్చింది. మార్చి మధ్యలోగా లేదా అంతకంటే ముందే ప్రక్రియ పూర్తి చేసే అవకాశం ఉంది..’ అని చెప్పారు.

**16 నెలలుగా ఏం చేస్తున్నారు?: మోహిత్ రావ్**
సింఘ్వీ వాదనలను పిటిషనర్లు పాడి కౌశిక్ రెడ్డి, కేటీఆర్ తరఫు సీనియర్ న్యాయవాది మోహిత్‌రావ్ తీవ్రంగా వ్యతిరేకించారు. ’గత 16 నెలలుగా ఈ వ్యవహారాన్ని స్పీకర్ కార్యాలయం తొక్కిపెడుతోంది. స్పీకర్ స్వయంగా నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకుంటామని గతంలో కోర్టుకు హామీ ఇచ్చి, ఇప్పటివరకు కేవలం ఒక్కసారి మాత్రమే విచారణ జరిపారు. ఒక ఎమ్మెల్యే బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి, కాంగ్రెస్ టికెట్‌పై ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. అయినా ఆయన ఇప్పటికీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేగానే కొనసాగుతున్నారు. ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి?..’ అని ప్రశ్నించారు. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం..తదుపరి విచారణను మూడు వారాలకు వాయిదా వేసింది.

**కోర్టులను రీల్స్ కోసం వాడుకోవద్దు**
విచారణ సందర్భంగాన్యాయవాద వృత్తిలోని నైతికతపై జస్టిస్ సంజయ్ కరోల్ కీలక వ్యాఖ్యలు చేశారు. కోర్టు గదుల్లో జరిగే వాదనలను రికార్డ్ చేసి సోషల్ మీడియాలో ‘రీల్స్’ రూపంలో పోస్ట్ చేయడంపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. ’న్యాయస్థానాలను రీల్స్ కోసం వాడుకోవద్దు. ఇది ఇప్పుడు ఒక కొత్త పరిశ్రమగా మారింది. బాధ్యతాయుతమైన ఆఫీసర్లుగా ఇలాంటి వాటిని ప్రోత్సహించవద్దు..’ అని హితవు పలికారు.

## కాంగ్రెస్, భారాస తోడు దొంగలు

-మొదటిపేజీ తరువాయి
తగ్గించడానికి ప్రయత్నించింది. తెలంగాణ జనాభాలో నిజమైన బీసీలు 46 శాతం ఉన్నారు. అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ 10శాతం ముస్లింలనూ బీసీలలో చేర్చి రాష్ట్ర జనాభాలో బీసీలు 56 శాతంగా పేర్కొంది. బీసీలు, ముస్లింలకు కలిపి వారు స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు కేటాయించారు. దీంతో బీసీలకు ప్రస్తుతం ఉన్న 34% కోటా 32 శాతానికి తగ్గుతుంది. ఇప్పుడు మత ప్రాతిపదికన 4శాతం రిజర్వేషన్లు కల్పించి, అదనంగా 10 శాతం జోడించి, కాంగ్రెస్ ముస్లింలను బీసీ వర్గాలలోకి అక్రమంగా చొప్పించడానికి ప్రయత్నిస్తోంది. దీనివల్ల అర్హులైన బీసీలకు నష్టం వాటిల్లుతుంది. బీసీలు తమ ఓట్లతోనే కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుతారు” అని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

**కాంగ్రెస్, భారాస తోడు దొంగలు**
రాష్ట్రంలో భారాస కేసీఆర్ కుటుంబ పాలన సాగిస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం సోనియా కుటుంబ పాలన సాగిస్తోందని.. ఈ రెండు పార్టీలు తోడు దొంగలని కిషన్‌రెడ్డి విమర్శించారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్లులో భాజపా నేత, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి, కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి రోడ్‌షోలో పాల్గొన్నారు. అనంతరం సభలో మాట్లాడారు. కేసీఆర్‌ను ఫాంహౌస్‌కు పంపినట్లే హామీలు నెరవేర్చని కాంగ్రెస్ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ పాలనలో స్కామ్‌లే.. స్కీమ్‌లు లేవు

సిరిసిల్ల




రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో స్కామ్‌లే తప్ప.. కొత్త స్కీమ్‌లు లేవని.. ఆరు గ్యారంటీల పేరిట ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సిరిసిల్ల, వేములవాడ పట్టణాల్లో శుక్రవారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు చేస్తున్న అన్యాయాలపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీ దొంగమాటలతో అధికారంలోకి వచ్చి అడ్డగోలు హామీలు ఇచ్చి పదవి ఎక్కిన తర్వాత ప్రజల్ని మోసం చేస్తుందన్నారు. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఎన్నికల సందర్భంగా వంద రోజుల్లో అమలు చేస్తానని హామీలతో రాసిచ్చిన బాండ్‌పేపర్‌ను ప్రజలకు కేటీఆర్ చూపించారు. తనకు ఓటు వేయకుంటే చనిపోతానని, నాలుగుసార్లు ఓడిపోయానని చెప్పి సానుభూతి డైలాగులతో మభ్యపెట్టిన ఆది శ్రీనివాస్ ఆ తర్వాత హామీల అమలు నుంచి అభివృద్ధి వరకు అడ్రస్ లేకుండా పారిపోయాడన్నారు.

**కాంగ్రెస్‌కు ఓటేస్తే.. మోసాలకు మద్దతిచ్చినట్టే...**
ఒకవేళ ఇన్ని రకాల మోసాల తర్వాత, ద్రోహాల తర్వాత కూడా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే ప్రజలకు మేము చేస్తున్నదే సరైందని, ప్రజలు కాంగ్రెస్‌కు అనుకూలంగా తీర్పు ఇస్తున్నారని రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తుందని కేటీఆర్ చెప్పారు. హామీల అమలుపై భవిష్యత్‌లోనూ దృష్టి పెట్టే అవకాశమే ఉండదని హెచ్చరించారు. కాంగ్రెస్ చెప్పిన హామీలు రూ.4 వేల పెన్షన్ నుంచి మొదలుకొని రైతు భరోసా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ , తులం బంగారం రావాలన్నా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ఓటు వేయాలన్నారు.

**దేవుడి పేరు చెప్పి ఓట్లు**
పార్లమెంట్ నియోజకవర్గం నుంచి రెండుసార్లు ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా చేసిందేమీ లేదని కేటీఆర్ చెప్పారు. రూ.15 లక్షలు ప్రతి ఇంటికి ఇస్తానని చెప్పిన మోదీ ఆ తర్వాత ఇచ్చిన హామీలన్నింటినీ పక్కన పెట్టారని విమర్శించారు. ప్రతీసారి ఎన్నికలు రాగానే దేవుడి పేరు చెప్పి కులం, మతం పేరు చెప్పి బీజేపీ ఓట్లు వేయించుకుంటుందన్నారు. ఈసారి కూడా బీజేపీ దొంగమాటలకు మోసపోవద్దని కోరారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో వేసే ఓటుతో మరోసారి కేసీఆర్ తిరిగి ముఖ్యమంత్రిని చేసుకునే ప్రస్థానం ప్రారంభం కావాలన్నారు. సిరిసిల్ల, వేములవాడల్లో జరిగిన ప్రచార సభల్లో బీఆర్ఎస్ నాయకులు చల్మెడ లక్ష్మీనరసింహారావు, కొండూరి రవీందర్‌రావు, తోట ఆగయ్య, తుల ఉమ, గూడూరి ప్రవీణ్, జిందం చక్రపాణి పాల్గొన్నారు.

# అబూజ్‌మాడ్‌లో భారీ ఎన్‌కౌంటర్

వరంగల్/కాళేశ్వరం:

మహారాష్ట్ర ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని అబూజ్‌మాడ్ అటవీ ప్రాంతంలో భారీ ఎన్‌కౌంటర్ సంభవించింది. పోలీసులుమావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు హతమయ్యారు. మృతుల్లో మహారాష్ట్రలోని గడ్చిరోలి డివిజన్ కమిటీ ఇన్‌చార్జి, వెస్ట్ సబ్‌జోనల్ బ్యూరో ఇన్‌చార్జి, సీపీఐ (మావోయిస్ట్) కంపెనీ నంబర్ 10 ఇన్‌చార్జి ప్రభాకర్ (తెలంగాణ, కామారెడ్డి జిల్లా వాసి) కూడా ఉన్నారు. ప్రభాకర్‌పై తెలంగాణ, మహారాష్ట్రల్లో రూ.50 లక్షల రివార్డు ఉంది. గత మూడు రోజులుగా కొనసాగిన ఆపరేషన్‌లో గురువారం రాత్రి వరకు ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకోగా, శుక్రవారం ఆపరేషన్లలో మరో నలుగురు (ఇద్దరు పురుషులు, ఇద్దరు మహిళలు) మావోయిస్టుల మృతదేహాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. మొత్తం మృతుల్లో నలుగురు పురుషులు, ముగ్గురు మహిళలు ఉన్నారు. మిగిలిన మావోయిస్టుల గుర్తింపు.. నిర్ధారణ కావాల్సి ఉంది. ఘటనాస్థలం నుంచి మూడు ఏకే47 రైఫిళ్లు, 1 ఎస్ఎల్ఆర్, ఒక 303 పిస్టల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌లో సీ60 జవాన్ దీపక్ చిన్న మాడవి (38) మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అహేరి తాలూకా మంద్రా గ్రామానికి చెందిన ఆయన గురువారం ఇద్దరు మావోయిస్టులను హతమార్చారు. అదే సమయంలో గుండెపోటు రావడంతో హెలికాప్టర్‌లో బ్రామగడ్ సబ్‌డిస్ట్రిక్ట్ ఆస్పత్రికి తరలించగా, అక్కడ మృతిచెందారు. మరో సీ60 జవాన్ జోగా మాడవ్‌కు బుల్లెట్ గాయాలయ్యాయి. ఆయనను హెలికాప్టర్‌లో గడ్చిరోలికి తరలించి వైద్యం చేస్తున్నారు. ఆపరేషన్‌కు సంబంధించిన పూర్తి వివరాలను గడ్చిరోలి పోలీసులు శనివారం విలేకరుల సమావేశంలో వెల్లడించనున్నారు.



**1995లో అజ్ఞాతంలోకి..**

సాక్షి ప్రతినిధి, కామారెడ్డి: మహారాష్ట్ర గడ్చిరోలి ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన సీనియర్ మావోయిస్టు ప్రభాకర్ అలియాస్ పడ్కల్ స్వామి అలియాస్ లోకేటి చందర్ రావు (60)ది కామారెడ్డి జిల్లా ఇస్రోజివాడి గ్రామం. 1995లో అడవిబాట పట్టిన ఆయన తిరిగి ఇంటిముఖం చూడలేదు. అప్పట్లో తండ్రి చనిపోయినా, మూడేళ్ల కిందట తల్లి చనిపోయినా ఇంటికి రాలేదు. సిర్నాపల్లి దళ కమాండర్‌గా, జిల్లా కమిటీ సభ్యుడిగా, జిల్లా కార్యదర్శిగానూ పనిచేశారు. పోలీసు నిర్బంధం పెరిగిన సమయంలో ఆయన్ను దండకారణ్యానికి పంపించారు. అక్కడ పీపుల్స్ గెరిల్లా లిబరేషన్ ఆర్మీకి ప్రభాకర్ నాయకత్వం వహించినట్టు తెలుస్తోంది. ఇటీవల ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన హిడ్మా నాయకత్వంలో ఆయన పనిచేసినట్టు ఈ మధ్య లొంగిపోయిన ఓ మావోయిస్టు నేత చెప్పారు. ప్రభాకర్ వెళ్లిన కొంత కాలానికి ఆయన భార్య నవత అలియాస్ లోకేటి సులోచన కూడా అజ్ఞాతంలోకి వెళ్లింది. ఎనిమిదేళ్ల కిందట అనారోగ్యంతో దండకారణ్యంలో చనిపోయింది. ఆయన కొడుకు రమేశ్ అలియాస్ అశోక్, కూతురు లావణ్య కూడా తల్లిదండ్రుల బాటలో నడిచారు. రెండు నెలల కిందట రమేశ్ లొంగిపోగా, లావణ్య ఛత్తీస్‌గఢ్‌లో అరెస్టయి జైల్లో ఉన్నారు.

# విద్య.. మోయలేని భారం కాదు

న్యూఢిల్లీ

విద్యాభ్యాసం అంటే మోయలేని భారంగా భావించొద్దని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించారు. కేవలం మార్కులపైనే కాకుండా జీవితాన్ని మెరుగుపర్చుకోవడంపై దృష్టి పెట్టాలని చెప్పారు. ఇతరులు చెప్పేది వినాలని.. చివరకు మన జీవితానికి సంబంధించిన నిర్ణయం మనమే తీసుకోవాలని పేర్కొన్నారు. మారాలన్న బలమైన సంకల్పం ఉన్నప్పుడే మన జీవన విధానం మారుతుందని స్పష్టంచేశారు. పరీక్షలు వస్తున్నాయంటే భయపడాల్సిన పని లేదని, పరీక్షలను పండుగలా భావిస్తూ ఆనందంగా జరుపుకోవాలని వెల్లడించారు. 'ప్రధానమంత్రితో పరీక్షా పే చర్చ2026'కార్యక్రమంలో భాగంగా దేశంలోని వేర్వేరు ప్రాంతాల నుంచి వచ్చిన పాఠశాల విద్యార్థులతో మోదీ ఢిల్లీలోని తన నివాసంలో సమావేశమయ్యారు. త్వరలో పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు విలువైన సూచనలు చేశారు. ఒత్తిడిని జయించి, పరీక్షలకు హాజరైతే విజయం సొంతమవుతుందని అన్నారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. ఈ వీడియోను మోదీ శుక్రవారం 'ఎక్స్'లో పోస్టుచేశారు. పరీక్షలను పూర్తి ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవడంపై విద్యార్థులతో చక్కటి చర్చ జరిగిందని వివరించారు. ఈ వీడియోను అందరూ తిలకించాలని కోరారు. పరీక్షా పే చర్చలో ప్రధానమంత్రి ఏం చెప్పారంటే.

**మనపై మనకు విశ్వాసం ఉండాలి**

"కంఫర్ట్ జోన్‌లో ఉండిపోతే జీవితం మారదు. అందుకోసం జీవన విధానం మార్చుకోవాలి. విద్యను భారంగా భావించకుండా అందులో పూర్తిగా నిమగ్నం కావాలి. అరకొరగా చదివితే ఉపయోగం ఉండదు. కేవలం మార్కులే పరమావధిగా భావించకుండా జీవితంపైనా దృష్టి పెట్టాలి. తల్లిదండ్రులు, టీచర్లు, మిత్రులు ఏం చెప్పారన్నది కాకుండా మనపై మనకు విశ్వాసం ఉండాలి. ఇతరులు చెప్పేది మనసులో పెట్టుకోవాలి.

మన జీవితాన్ని మార్చే నిర్ణయం మనమే తీసుకోవాలి. ఆశించిన లక్ష్యం సమీపంలోనే ఉంటుంది. కానీ, దాన్ని అందుకోవాలంటే కష్టపడాలి. మనసును అదుపులో పెట్టుకొని చదివితే అనుకున్నది సాధించడం సులభమే. మార్కుల కోసం ఎక్కువ ఆరాట పడొద్దు. గత ఏడాది బోర్డు పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి పేరు ఎవరికైనా గుర్తుందా? చాలావరకు గుర్తుండదు. అలాంటి విద్యార్థిని కొద్దిసేపు ప్రశంసిస్తాం, తర్వాత మర్చిపోతాం. అందుకే పరీక్షల్లో మార్కులే ముఖ్యమని భావించడానికి వీల్లేదు.

**చదువులో సొంత విధానం ఉండాలి**

విద్యార్థుల భవిష్యత్తు గురించి తల్లిదండ్రులు ఆందోళన చెందుతుంటారు. చదువు విషయంలో ఒత్తిడి చేస్తుంటారు. చదివే విధానం గురించి తల్లిదండ్రులు ఒకలా, టీచర్లు మరొకలా చెబుతుంటారు. విద్యార్థులు ఇంకోలా భావిస్తుంటారు. మొత్తానికి వారిలో గందరగోళం ఏర్పడుతుంది. ఏది సరైందో నిర్ణయించుకోలేరు. ఒక ఇంటిలో తోబుట్టువుల్లోనే ఎన్నో వ్యత్యాసాలు ఉంటాయి. ఎవరి సొంత విధానం వారికే ఉంటుంది. అందుకే చదువు విషయంలో మీకు ఏది నచ్చితే అదే చేయండి.

కొందరు రాత్రిపూట చదువుకోవడానికి, మరికొందరు ఉదయం పూట చదువుకోవడానికి ఇష్టపడుతుంటారు. మీకు ఎప్పుడు చదుకోవడం వెసులుబాటుగా ఉంటుందో అప్పుడే చదువుకోండి. సొంత విధానాన్ని నమ్ముకోవాలి. ఇతరుల సూచనలు జాగ్రత్తగా వింటూ..



సొంత అనుభవాల ద్వారా ఆ విధానంలో మార్పులు చేసుకోవచ్చు. ఎవరో ఏదో చెప్పారని గుడ్డిగా అనుసరించాల్సిన పనిలేదు. నేను 'పరీక్షా పే చర్చ'ను ప్రారంభించినప్పుడు కొన్నాళ్లు ఒకేలాగా కొనసాగింది. తర్వాత మెరుగుపర్చాం. వేర్వేరు రాష్ట్రాల్లో సెషన్లు నిర్వహించాం. మూలానికి కట్టుబడి ఉంటూనే ఫార్మాట్ మార్చాం.

**జరిగిపోయిన దాని గురించి ఎందుకు?**

విద్యార్థులు గతాన్ని తవ్వుకుంటూ సమయం వృథా చేయొద్దు. భవిష్యత్తు గురించి ఆలోచించాలి. జరిగిపోయిన దాని గురించి నేను అంతగా పట్టించుకోను. ఇకపై ఏం జరగబోతోందో దానిపైనే నా దృష్టి ఉంటుంది. పరీక్షల్లో రాబోయే ముఖ్యమైన ప్రశ్నలు, సమాధానాలు మాత్రమే టీచర్లు బోధించే విధానం గతంలో ఉండేది. పరీక్షల్లో మంచి మార్కుల కోసం అలా చేసేవారు. నిజానికి ఒక మంచి టీచర్ జీవితానికి పనికొచ్చే అన్ని అంశాలూ బోధిస్తాడు. విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తాడు. జీవితం అంటే పరీక్షలు ఒక్కటే కాదు, జీవితంలో పైకి ఎదగడానికి విద్య ఒక సాధనం. నేను ప్రధానమంత్రిని అయ్యాను. విభిన్నంగా పనిచేయండి అని ప్రజలు చెబుతుంటారు. మీరు కూడా విభిన్నంగా చదవడం ప్రయత్నించండి.

**ఇంటర్నెట్‌పై సమయం వృథా చేయొద్దు**

ఇంటర్నెట్‌లో గేమింగ్‌లు పక్కనపెట్టి చదువుపైనే దృష్టి పెట్టాలంటూ విద్యార్థులపై సమాజం నుంచి ఒత్తిడి ఉన్నమాట నిజమే. గేమింగ్ అంటే ఒక అభిరుచి మాత్రమే కాదు.. అదొక నైపుణ్యం. అందులో రాణించాలంటే వేగం, అప్రమత్తత అవసరం. సెల్ఫ్ డెవలప్‌మెంట్‌కు గేమింగ్ తోడ్పడుతుంది. నాణ్యమైన గేమ్‌ల్లో అనుభవం పెంచుకోండి. అదేసమయంలో చదువును నిర్లక్ష్యం చేయొద్దు. గేమింగ్‌లో జూదానికి దూరంగా ఉండాలి. జూదాన్ని అరికట్టే చట్టాలు మనదేశంలో ఉన్నాయి. ఆన్‌లైన్ బెట్టింగ్‌లు చాలా ప్రమాదకరం.

దేశంలో ఇంటర్నెట్ చౌకగా దొరుకుతోంది కదా అని దానిపైనే సమయం వృథా చేయకండి. నిర్మాణాత్మక నైపుణ్యాలు పెంచుకోవడం కోసం గేమ్‌లు ఆడొచ్చు. భారతీయ సంస్కృతి, పురాణ గాథలతో ముడిపడి ఉన్న స్టోరీ టెల్లింగ్ గేమ్‌లను అభివృద్ధి చేయండి. వాటిని సోషల్ మీడియాలో పంచుకుంటే చక్కటి గుర్తింపు లభిస్తుంది. అప్పుడు తల్లిదండ్రులు సంతోషిస్తారు. మరింత ప్రోత్సహిస్తారు. కొత్త ఐడియాలు ఇస్తారు. పంచతంత్ర కథల ఆధారంగా గేమ్‌ను అభివృద్ధి చేయొచ్చు. మీరు క్రియేటర్‌గా మారండి. సొంతంగా సోషల్ మీడియా పేజీ ప్రారంభించండి.

**విద్యార్థి ఒక అడుగు ముందే ఉండాలి**

విద్యార్థి వేగం ఎల్లప్పుడూ టీచర్ వేగం కంటే ఎక్కువే ఉండాలి. అలా ఉండేలా చూసే బాధ్యత టీచర్లదే. అంటే టీచర్ కంటే విద్యార్థి ఒక అడుగు ముందే ఉండాలి. విద్యార్జనలో సమతూకం ఉండేలా జాగ్రత్తపడాలి. చదువుతోపాటు విశ్రాంతి, నైపుణ్యాలు, అభిరుచులకు ప్రాధాన్యం ఇవ్వాలి. లైఫ్ స్కిల్స్, ప్రొఫెషనల్ స్కిల్స్ అని రెండు రకాల నైపుణ్యాలు ఉంటాయి. ఆ రెండింటినీ విడదీసి చూడలేం. కేవలం ఒకదానివైపే మొగ్గు చూపితే జీవితంలో విఫలమవుతారు. రెండు రకాల నైపుణ్యాలూ సమానమే"అని ప్రధాని మోదీ వివరించారు.

**గిన్నిస్ రికార్డుకెక్కిన చర్చ**

ప్రధాని మోదీ ఆధ్వర్యంలో 'పరీక్షా పే చర్చ'2018లో ప్రారంభమైంది. ప్రతిఏటా ఆయన విద్యార్థులతో సంభాషిస్తున్నారు. వార్షిక పరీక్షల ముందు వారిలో ఆత్మస్థైర్యం నింపుతున్నారు. పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు. ఇది దేశంలో అతిపెద్ద విద్యా కార్యక్రమాల్లో ఒకటిగా గుర్తింపు పొందింది. పరీక్షా పే చర్చలో పాల్గొనడం కోసం 2023లో 38.8 లక్షల మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకోగా, 2025లో ఆ సంఖ్య 3.53 కోట్లకు చేరింది. ఈ ఏడాది 4.5 కోట్ల మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ కార్యక్రమం ఇప్పటికే గిన్నిస్ బుక్ రికార్డుకెక్కింది.

**ఇంకా 25 ఏళ్లు ఉన్నాయి**

పరీక్షా పే చర్చలో విద్యార్థులతో మోదీ ఒక ఆసక్తికరమైన విషయం పంచుకున్నారు. గత ఏడాది సెప్టెంబర్ 17వ తేదీన ఆయన 75వ జన్మదినం జరిగింది. ఈ సందర్భంగా ఓ నాయకుడు ప్రధానమంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. మీకు 75 ఏళ్లు వచ్చాయంటూ గుర్తుచేశారు. మోదీ బదులిస్తూ.. 75 ఏళ్లు రావడం కాదు, ఇంకా 25 ఏళ్లు ఉన్నాయని చెప్పారు. మణిపూర్ సైనిక్ స్కూల్ నుంచి వచ్చిన ఇమోటా కె.శ్యామ్ అనే విద్యార్థి మోదీతో మాట్లాడాడు. చిన్నప్పటి నుంచి మీరంటే ఎంతో స్ఫూర్తి అని అన్నాడు. తన పుట్టినరోజు గురించి తెలిపాడు. మోదీ స్పందిస్తూ... 'జరిగిపోయినదాన్ని నేను లెక్కపెట్టను. జరగబోయేది మాత్రమే లెక్కిస్తా. మీకు నేను చెప్పేది ఒక్కటే. పాత విషయాల గురించి ఆలోచిస్తూ టైమ్ వేస్టు చేసుకోకండి. జరగబోయేదే ఆలోచించండి. మిగిలిన జీవితం ఎలా జీవించాలో యోచించండి"అని సూచించారు.

## బదులిచ్చే ధైర్యం ప్రధానికి లేదు

న్యూఢిల్లీ

ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యసభలో చేసిన ప్రసంగంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శుక్రవారం విమర్శలు గుప్పించారు. తమ ప్రశ్నలకు సమాధానం చెప్పే ధైర్యం ప్రధానికి లేదన్నారు. ప్రభుత్వం సభను ప్రజాస్వామ్య పద్ధతిలో నడపాలనుకోవడం లేదని ఆరోపించారు. పదేపదే అబద్ధాలు చెప్పడమే మోదీ పని అని ఆరోపించారు. "రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై మోదీ తన 97 నిమిషాల ప్రసంగంలో ముఖ్యమైన, అవసరమైన విషయం ఒక్కటీ చెప్పలేదు. ఇంకా వందేళ్లు, 75 ఏళ్లు, 50 ఏళ్ల కిందటి సంగతులే మాట్లాడుతున్నారు" అని ఎద్దేవా చేశారు. "లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ ప్రస్తావించిన ఆర్మీ మాజీ చీఫ్ నరవణే పుస్తకం ఇంకా ప్రచురణ కాలేదని అధికార పక్షం పార్లమెంటులో చెబుతోంది. తాము ఆ పుస్తకాన్ని బాహాటంగా చూపినా వారికి అర్థం కావడం లేదు. ముందుగా వాస్తవాలను శ్రద్ధగా విని, ఆపై సమాధానం చెప్పాలి" అని ఖర్గే అన్నారు. రాహుల్, కేంద్ర మంత్రి రవ్‌నీత్ బిట్టూ వివాదంపైనా ఆయన స్పందించారు. సభ బయట ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన సంభాషణను సిక్కులకు జరిగిన అవమానంగా ముద్ర వేశారని మండిపడ్డారు. "సిక్కులను కాంగ్రెస్ పార్టీ ఎంతో గౌరవిస్తుంది. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా, తర్వాత ప్రధానిగా పనిచేశారు" అని గుర్తు చేశారు. సిక్కులను, దళితులను, ఆదివాసీలను ఎవరినీ గౌరవించే అలవాటు లేనిది బీజేపీకేనన్నారు. ఇతరు లను ఎలా కించపరచాలా అనే మోదీ ఆలోచిస్తారని ఖర్గే ఆరోపించారు. "దేశంలో ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించిందే తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ. కానీ మోదీ మాత్రం వాటిని దివాలా తీసే కర్మాగారాలు అని పిలుస్తూ నెహ్రూపై విమర్శలు చేస్తున్నారు. దేశాన్ని నడిపే దార్శనికత మోదీకి లేదు" అన్నారు. రాహుల్ ఏం ప్రశ్నలు అడుగుతారో, ఎలాంటి వాస్తవాలు బయటపెడతా రోనని మోదీ భయపడుతున్నారని ఎద్దేవా చేశారు. "లోక్‌సభలో మోదీపై దాడి జరుగుతుందని నిఘా సమాచారముందని చెబుతున్నారు. అంత గొప్ప ఇంటలిజెన్స్ పుల్వామా వంటి ఉగ్ర దాడుల సమయంలో ఏమైంది?" అని ఖర్గే ప్రశ్నించారు. "ఎప్‌స్టీన్ ఫైల్స్ బయటపడ్డ తరవాత మోదీ ఆందోళనగా ఉన్నారు. అందుకే అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు లొంగిపోయి ఆ దేశంతో ఏకపక్ష వాణిజ్య ఒప్పందం కుదుర్చు కున్నారు. తద్వారా మన దేశ రైతులను బలిపశు వులను చేశారు" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వాయిదా పర్వం

న్యూఢిల్లీ

లోక్‌సభలో వి పక్షాల ఆందోళనలు శుక్రవారం కూడా నిర్విరోధంగా కొనసాగాయి. దాంతో కార్యకలాపాలేవీ సాగించకుండానే సభ మరోసారి వాయిదాపడింది. ఉదయం సభ ప్రారంభం కాగానే విపక్ష సభ్యులు పలు అంశాలపై ఆందోళనకు దిగారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకెళ్లారు. స్పీకర్ ఓం బిర్లా వారించినా లాభం లేకపోయింది. దాంతో, ఇలాంటి అంతరాయాలతో ఈ సమావేశాల్లో ఇప్పటికే ఏకంగా 19 గంటల విలువైన సభా సమయం వృథా అయిందంటూ ఆయన ఆవేదన వెలిబుచ్చారు. కాంగ్రెస్ సభ్యురాలు ప్రియాంకగాంధీ అడగాల్సిన ప్రశ్న కూడా జాబితాలో ఉందని తెలిపారు. అయినా లాభం లేకపోవడంతో, ఇటువంటి సభను తాను నడపలేనంటూ స్పీకర్ ఆగ్రహం వెలిబుచ్చారు. నాలుగు నిమిషాలకే సభను వాయిదా వేశారు. మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి సమావేశమయ్యాక కూడా అవే దృశ్యాలు కన్పించాయి. సభ్యులు నినాదాల నడుమ తిరిగి వెల్‌లోకి దూసుకెళ్లారు. తమ స్థానాల్లోకి తిరిగి వెళ్లాల్సిందిగా ప్యానెల్ స్పీకర్ కృష్ణప్రసాద్ తెన్నేటి పదేపదే విజ్ఞప్తి చేసినా లాభం లేకపోయింది. దాంతో సభను సోమవారానికి వాయిదా వేస్తున్నట్టు ఆయన ప్రకటించారు.

**వారం రోజులుగా...**

లోక్‌సభ గత సోమ వా రం నుంచీ విపక్షాల నిరసనలతో అట్టుడు కుతోంది. పలు అంశాలపై అధికార, విపక్షాలు నడుమ నువ్వా, నేనా అన్నట్టు తలపడుతున్నాయి. 2020 భారత్‌చైనా ఘర్షణకు సంబంధించి నాటి ఆర్మీ చీఫ్ ఎం.ఎం.నరవణె రాసిన పుస్తకంలోని అంశాలను ప్రస్తావించేందుకు రాహుల్ చేసిన ప్రయత్నం వివాదానికి దారి తీయడం తెలిసిందే. దానిపై మొదలైన రగడ కొనసాగుతూనే ఉంది. దాంతో రాష్ట్రప తి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని గత 22 ఏళ్లలో ఎన్నడూ లేని విధంగా ప్రధాని సమాధానం లేకుండానే సభ ఆమోదించింది.

**కాంగ్రెస్ నిరసన**

లోక్‌సభ వాయిదా పడ్డాక పార్లమెంటు ప్రాంగణంలో మకరద్వారం వద్ద కాంగ్రెస్‌తో పాటు పలు ఇతర పార్టీల ఎంపీలు నిరసనకు దిగారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందం, నరవణె పుస్తకం, 8 మంది ఎంపీల సస్పెన్షన్ తదితరాలపై నినాదాలతో హోరెత్తించారు. 'వాణిజ్య వల'అంటూ అమెరికా ఒప్పందంపై బ్యానర్ ప్రదర్శించారు. ప్రియాంక, సస్పెండైన ఎంపీలతో పాటు పలువురు వీటిలో పాల్గొన్నారు.

## అర్ధరాత్రి హైడ్రామా.. ఎంపీ అరెస్ట్



ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నాయి. వీటిలో పాల్గొని ఊరికి వచ్చిన బిహార్ పూర్ణియా నియోజకవర్గ ఇండిపెండెంట్(స్వతంత్ర) ఎంపీని పాట్నా పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ విషయం ఇప్పుడు అంతటా చర్చనీయాంశమైంది. శుక్రవారం అర్ధరాత్రి దాదాపు మూడు గంటల పాటు ఎంపీ రాజేశ్ రంజన్ అలియాస్ పప్పు యాదవ్ ఇంటి దగ్గర హైడ్రామా నడిచింది. ఎట్టకేలకు పోలీసులు.. 31 ఏళ్ల క్రితం నాటి కేసులో పప్పు యాదవ్‌ని అరెస్ట్ చేశారు.

**కేసు ఏంటి?**

1995లో వినోద్ బిహారి లాల్ అనే వ్యక్తికి సంబంధించిన ఇంటిని అద్దెకు తీసుకున్న పప్పు యాదవ్.. తర్వాత దాన్ని కబ్జా చేశారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో వినోద్.. అప్పట్లో పోలీసులని ఆశ్రయించారు. పప్పు యాదవ్‌పై ఫోర్జరీ, మోసం, బెదిరింపులు తదితర సెక్షన్ల ప్రకారం కేసులు నమోదు చేశారు. ఈ కేసులోనే తాజాగా కోర్టు వారెంట్ జారీ చేసింది. దీనిని తీసుకుని పోలీసులు.. శుక్రవారం రాత్రి పాట్నాలోని మందిరి ప్రాంతంలో ఉన్న పప్పు యాదవ్ ఇంటికి వచ్చారు. కానీ అరెస్ట్ చేసేందుకు మూడు గంటలకు పైగానే పట్టేసింది. 50 మంది పోలీసులు వచ్చినప్పటికీ.. పప్పు యాదవ్ అనుచరలు రంగంలోకి దిగడంతో పెద్ద హైడ్రామా నడిచింది. ఎట్టకేలకు భారీ బందోబస్తు నడుమ పప్పు యాదవ్‌ని పోలీసులు అరెస్ట్ చేశారు. వైద్య పరీక్షల చేసి అనంతరం పోలీస్ స్టేషన్‌కి తీసుకుని వెళ్లే అవకాశముంది. అయితే రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే ప్రభుత్వం తనని వేధిస్తోందని.. అరెస్ట్ సమయంలో పప్పు యాదవ్ మండిపడ్డారు.

# రంగు రంగుల కండువాల 'సొల్లు పురాణం' నమ్మొద్దు!

- పదేళ్లు పాలించి 'పట్టా' ఇవ్వని దొరలు..
ఇప్పుడు ఓట్ల కోసం వస్తారా?
- అధికారం మనది.. అభివృద్ధి చేసేది మనమే..
- ప్రతిపక్షాల మాయమాటలపై మంత్రి పొంగులేటి నిప్పులు





**ఖమ్మం జిల్లా బ్యూరో అక్షర రేఖ న్యూస్ ఫిబ్రవరి 6** పాల్వంచ : "ఎన్నికలు రాగానే చుట్టాల్లా వస్తారు.. రంగు రంగుల కండువాలు మార్చి మాయమాటలు చెబుతారు.. పదేళ్లు అధికారంలో ఉండి పేద ప్రజలకు రేషన్ కార్డు ఇవ్వాలన్న జ్ఞానం లేని ఆ 'దొర'లు, ఇప్పుడు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతున్నారు?" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రతిపక్షాలపై నిప్పులు చెరిగారు. శుక్రవారం కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పాల్వంచలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యర్థుల వైఫల్యాలను ఎండగడుతూ వ్యాఖ్యలు చేశారు. కత్తి ఒకరికిచ్చి.. యుద్ధం చేయమంటే కుదురుతుందా? "రాష్ట్రంలో ఉన్నది ప్రజా ప్రభుత్వం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రిగా మీ శీనన్న మీ వారు. కత్తి ఒకరి చేతికి ఇచ్చి, యుద్ధం నన్ను చేయమంటే నేను చేయలేను. ప్రభుత్వం మనదైనప్పుడే అభివృద్ధి సాధ్యం. ఓట్ల కోసం వచ్చే రకరకాల వ్యక్తుల 'సొల్లు పురాణం' నమ్మకండి. అధికారం లేని వారికి ఓటేస్తే అభివృద్ధి కుంటుపడుతుంది. హస్తం గుర్తును గెలిపిస్తేనే మీ సమస్యలు తీర్చే బాధ్యత నేను "పదేళ్లుగా నా పేద చెల్లెమ్మలు ఇందిరమ్మ ఇళ్ల కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురుచూశారు. ఆనాడు పట్టించుకోని వారు, నేడు మీ ముందుకు వస్తున్నారు. గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన బ్రిడ్జిలు, అస్తవ్యస్తమైన రోడ్లే వారి అసమర్థతకు సాక్ష్యం. సర్వే నంబర్ 727 భూ సమస్యను ఏళ్ల తరబడి ఎందుకు గాలికొదిలేశారు? మీ ఇంటి పెద్ద కొడుకుగా ఈ సమస్యను శాశ్వతంగా పరిష్కరించి, సాగులో ఉన్న ప్రతి నిరుపేదకు పట్టా ఇచ్చే బాధ్యత నాది."మాయ మాటలకి కాలం చెల్లింది "రంగులు మార్చే నాయకులకు ఈ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలి. ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం. 25 ఏళ్లుగా ఎన్నికల్లేక వెనుకబడ్డ పాల్వంచకు నిధుల ప్రవాహం రావాలన్నా, ఇళ్ల పట్టాలు అందాలన్నా కాంగ్రెస్ పార్టీ, మిత్రపక్షమైన సీపీఎం పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలి" అని మంత్రి పిలుపునిచ్చారు.

## వైసిపిపై కూటమి బ్రహ్మాస్త్రం సిద్ధం

విజయవాడ

ఏపీ విషయంలో భారతీయ జనతా పార్టీ ప్రత్యేకంగా దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఇటీవల డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. ప్రత్యేకంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తో సమావేశం కావడం వెనుక భారీ వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ పర్యటన నుంచి వచ్చిన వెంటనే పవన్ కళ్యాణ్ సీఎం చంద్రబాబుతో సమావేశం అయ్యారు. వారిద్దరి మధ్య సుదీర్ఘ భేటీ కొనసాగింది. ఇది సాధారణ భేటీ కాదని.. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని కూకటి వేళ్ళతో పెకిలించే భారీ వ్యూహంతో జరిగిన సమావేశం అని పొలిటికల్ వర్గాల్లో ప్రచారం నడుస్తోంది. రాష్ట్ర రాజకీయాల్లోని ప్రకంపనలు సృష్టిస్తోంది. మున్ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చాలా అంశాల్లో టార్గెట్ అయ్యే అవకాశం ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది.పవన్ ఢిల్లీ వెళ్లారు. అమిత్ షా తో భేటీ అయ్యారు. అటు నుంచి వచ్చిన వెంటనే జనసేన విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. పార్టీ ఎమ్మెల్యేలతో పాటు ఎంపీలకు కీలక ఆదేశాలు ఇచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని ఎదుర్కొనే విషయంలో వైఫల్యాలను ప్రస్తావించారు. చివరకు తన సోదరుడు నాగబాబును సైతం తప్పు పడుతూ మాట్లాడినట్లు వార్తలు వచ్చాయి. తిరుమల లడ్డు వివాదానికి సంబంధించి ఎందుకు మాట్లాడలేదని కూడా ప్రశ్నించారు. అలా సొంత పార్టీ శ్రేణులను అప్రమత్తం చేసిన పవన్ కళ్యాణ్ సీఎం చంద్రబాబుతో సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ఈరోజు మళ్లీ సీఎం చంద్రబాబు తో పాటు బిజెపి నేతలతో కూడా సంయుక్త సమావేశం నిర్వహిస్తున్నారు పవన్. తద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేసుకుంటూ భారీ వ్యూహం సిద్ధమవుతున్నట్లు స్పష్టమవుతోంది.నెయ్యి వివాదానికి సంబంధించి ప్రత్యేక దర్యాప్తు బృందం చేపట్టిన విచారణ, దానికి సంబంధించి ఛార్జ్ షీట్ కోర్టులో దాఖలు చేసింది. అయితే 36 మంది నిందితులుగా చూపింది. అందులో కల్తీ నెయ్యి సరఫరా చేసిన డైరీ యజమానులు, టిటిడి మాజీ ఉద్యోగుల పాత్ర బయటపడింది. నెయ్యి బదులు పామాయిల్ మిశ్రమాన్ని, కెమికల్స్ ను వాడి కోట్లాదిమంది భక్తుల నమ్మకాన్ని తాకట్టు పెట్టిన వారిని అరెస్టు చేయడం ద్వారా ప్రభుత్వం బలమైన సందేశాన్ని పంపాలని నిర్ణయించింది. కేవలం అరెస్టులకి పరిమితం కాకుండా.. గత ప్రభుత్వంలోని కీలక నేతల ప్రమేయంపై ఆధారాలను ప్రజల ముందు ఉంచే ఆలోచనలో ఉంది కూటమి.ఒక్క మాటలో చెప్పాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హిందూ వ్యతిరేక విధానాలను ప్రజల ముందు ఉంచే ప్రయత్నం చేయనుంది కూటమి. ఈ అంశాన్ని కేవలం ఒక కేసుగా మాత్రమే కాకుండా.. హిందూ ధర్మ పరిరక్షణ కోణంలో సామాన్య భక్తుల దగ్గరకు తీసుకెళ్లాలని చంద్రబాబుతో పాటు పవన్ కళ్యాణ్ భావిస్తున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఎదురుదాడిని సమర్థవంతంగా తిప్పి కొట్టడమే కాకుండా.. వారు చేసిన తప్పులను ప్రజల వద్ద చర్చించేలా ప్రచార వ్యూహాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలో ప్రజాక్షేత్రంలో భారీ బహిరంగ సభలు లేదా ధర్మరక్షణ యాత్రల ద్వారా ప్రజలకు వాస్తవాలను వివరించే అవకాశం ఉంది. ఈ విషయంపైనే పవన్ కళ్యాణ్ కేంద్ర హోం మంత్రి అమిత్ షా తో చర్చించారని.. ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన తర్వాత పవన్ ఈ విషయంపై సీఎం చంద్రబాబుతో చర్చించారని.. ఈరోజు రాష్ట్ర బిజెపి నేతలతో కలిసి భారీ వ్యూహరచన చేయనున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గట్టిగానే టార్గెట్ అవుతుందన్నమాట.

## జగన్ మారినట్టేనా సామాన్యులకు దొరకని అపాయింట్ మెంట్

గుంటూరు

వైసీపీ అధినేత వైఎస్ జగన్ పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారిని గుర్తించాలి. తాడేపల్లి కేంద్ర కార్యాలయానికి వచ్చి కలసి ఫోటోలు దిగి స్టేటస్ గా పెట్టుకున్న వారికే పదవులు ఇవ్వకుండా గ్రామాల్లో ఎవరు నిజంగా కష్టపడుతున్నారు? ఎవరికి జనంలో బలం ఉందన్నది చూడాలి. అది తెలుసుకోవాలంటే కేవలం కోటరీమీదనో.. స్థానిక నాయకుల మీదనో ఆధారపడితే

# జంగం పేట్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం 3 వార్డ్ అభ్యర్థి స్వప్న గోవర్ధన్ రెడ్డి





ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు

**జిన్నారం మున్సిపల్ ఫిబ్రవరి 6 (అక్షర రేఖ న్యూస్)** జిన్నారం మున్సిపల్ పరిధిలోని జంగంపేట్ మూడో వార్డు అభ్యర్థి సప్న గోవర్ధన్ రెడ్డి ప్రచారంలో ముఖ్య అతిథులుగా పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి పాల్గొని ప్రచారం హోరెత్తించారు జంగంపేట గ్రామం అంతా ఒక పండుగ వాతావరణంలో అంగరంగ వైభవంగా ప్రచారం నిర్వహించడం జరిగింది కాటా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం పథకాలు తెలియపరుస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ సర్వే నెంబర్ 376 భూములు పట్టాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు అదేవిధంగా బి ఆర్ ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజల భూములు లాక్కోవడమే ధ్యేయంగా పనిచేస్తుందని వేళ్ళ వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రజలంతా ఏకమై మీ అభ్యర్థి సప్న గోవర్ధన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు మాట్లాడుతూ ముందుగా ప్రజల సమస్యలు తెలుసుకుని వారి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తారని ఆయన అన్నారు బి ఆర్ ఎస్ పార్టీ మోసపూరిత హామీలకు నమ్మి మళ్ళీ మోసం కావద్దని ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి అభివృద్ధి ఎలా ఉంటుందో స్వప్న గోవర్ధన్ రెడ్డి చేసి చూపిస్తారని వారు అన్నారు మేము మీకు ఉన్నాం ఎటువంటి పథకాలు అయినా ప్రజలకు అందరికీ అందేలా చూస్తామని మీరు భారీ మెజార్టీతో స్వప్న గోవర్ధన్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు సప్న గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ సమస్యలను వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రజాసేవ కోసం గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆమె అన్నారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలను మోసం చేసిన పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ అని ప్రజల వద్ద భూములని లాక్కున్నారని కొంతమంది సంతకాలు పెట్టలేమని పెట్టిన వారికి ఇప్పుడు వరకు ఎటువంటి న్యాయం జరగలేదని ఇకపై కాటా శీనన్న నీలం మదన్న రామలక్ష్మణుల మాకు అండగా ఉన్నారని మా రైతుల సమస్యను వెంటనే తీర్చాలని ఆయన తెలపడం జరిగింది అడుగడుగునా అభ్యర్థి స్వప్న గోవర్ధన్ రెడ్డిని ప్రజలు ఆశీర్వదిస్తున్నారు మీ ఆశీర్వాదం ఎల్లప్పుడూ మాకు ఉండాలని అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు ఆలోచించి ఓటు వేయాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున యువత గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగిందిరి

# జిన్నారంలో ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ జోరు





**జిన్నారం మున్సిపల్ ఫిబ్రవరి 6 (అక్షర రేఖ న్యూస్)**మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిన్నారం మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగింది. ఈ ప్రచారంలో 2వ వార్డు అభ్యర్థి నరేష్, 4వ వార్డు అభ్యర్థి పుట్టి విజయలక్ష్మి భాస్కర్ ముదిరాజ్, 5వ వార్డు అభ్యర్థి అనిత, 18వ వార్డు అభ్యర్థి దీన గార్లను మద్దతుగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ నీలం మధు పాల్గొని, కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు అభ్యర్థులు మాట్లాడుతూ గ్రామ సమస్యలు తెలపడం జరిగింది సర్వేనెంబర్ 1 భూ బాధితులకు ఇన్ని సంవత్సరాలు గడిచిన న్యాయం జరగలేదని ఎన్నో పోరాటాలు చేసిన ఇంతవరకు ఫలితం రాలేదని వారు తెలపడం జరిగింది అదేవిధంగా మంచినీటి కొరత ఎక్కువ ఉందని అదే విధంగా అండర్ డ్రైనేజ్ సిసి రోడ్లు ఇలా ఎన్నో సమస్యలు ఉన్నాయని వారు తెలపడం జరిగింది ఇన్చార్జి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మీ సమస్యలన్నీ సర్వేనెంబర్ ఒకటి భూ బాధితులకు త్వరలో పట్టాలు ఇప్పిస్తామని కాట శ్రీనివాస్ గౌడ్ తెలిపారు ప్రజలు నలుగురి అభ్యర్థులని భారీ మెజార్టీతో గెలిపించాలని గెలిపించిన వెంటనే మీ సమస్యను వారే పరిష్కరిస్తారని వారికి అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది పటాన్చెరు గడ్డపై ఇద్దరు రామలక్ష్మణుల మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని మీకు ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలు అన్నీ అందే విధంగా చూస్తామని అధికారంలో ఉన్న పార్టీని గెలిపిస్తే మనం పనులు చేసుకోవడానికి అవకాశం ఎక్కువగా ఉంటుందని వారు అన్నారు నీలం మధు మాట్లాడుతూ రైతుల కోసం నిరంతరం పోరాటం చేసిన పుట్టి విజయలక్ష్మి భాస్కర్ నరేష్ ఎల్లప్పుడు ప్రజల్లో ఉంటూ ప్రజలకు సమస్యలు తెలుసుకుంటూ మాకు ఎల్లప్పుడూ అందిస్తున్నారని వారు అన్నారు బి ఆర్ ఎస్ పార్టీ గత పది సంవత్సరాల్లో మోసపూరిత హామీలతో చేసింది ఏమీ లేదని ప్రజల భూములను లాక్కోవడమే తప్ప ప్రజలకు ఇచ్చిన హామీలు ఏమి నెరవేర్చలవని 1000 వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేసిన పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ అని అన్నారు ఇకనైనా మీ అభ్యర్థుల్ని భారీ మెజార్టీతో గెలిపించి మీ సమస్యను మీరే తీర్చుకునేలా చేస్తామని ఎల్లప్పుడూ కాటా శ్రీనివాస్ గౌడ్ నీలం మధు ముదిరాజ్ మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి అండగా ఉన్నామని ప్రజలు నమ్మి మనం అధికారంలో ఉన్నాం కాబట్టి మనం ఎటువంటి పనులైన చేసుకోవడం సులభం జిన్నారం అభివృద్ధి పథంలో నడిపిస్తామని వారు అన్నారు ప్రజలందరూ మోసపూరిత హామీలను నమ్మి మోసపోవద్దని నిరుపేద అభ్యర్థులను సేవ చేసే అవకాశం కల్పించాలని వారు ప్రజల్ని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున మహిళలు యువత గ్రామస్తులు అభ్యర్థులు పాల్గొన్నారు

## జంగం పేట్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం 3 వార్డ్ అభ్యర్థి స్వప్న గోవర్ధన్ రెడ్డి

ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా
శ్రీనివాస్ గౌడ్ మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు





**జిన్నారం మున్సిపల్ ఫిబ్రవరి 6 (అక్షర రేఖ న్యూస్)** జిన్నారం మున్సిపల్ పరిధిలోని జంగంపేట్ మూడో వార్డు అభ్యర్థి సప్న గోవర్ధన్ రెడ్డి ప్రచారంలో ముఖ్య అతిథులుగా పటాన్చెరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు మండల అధ్యక్షులు వడ్డే కృష్ణ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి పాల్గొని ప్రచారం హోరెత్తించారు జంగంపేట గ్రామం అంతా ఒక పండుగ వాతావరణంలో అంగరంగ వైభవంగా ప్రచారం నిర్వహించడం జరిగింది కాటా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం పథకాలు తెలియపరుస్తూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ సర్వే నెంబర్ 376 భూములు పట్టాలు ఇప్పిస్తానని హామీ ఇచ్చారు అదేవిధంగా బి ఆర్ ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రజల భూములు లాక్కోవడమే ధ్యేయంగా పనిచేస్తుందని వేళ్ళ వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ప్రజలంతా ఏకమై మీ అభ్యర్థి సప్న గోవర్ధన్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ నీలం మధు మాట్లాడుతూ ముందుగా ప్రజల సమస్యలు తెలుసుకుని వారి సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తారని ఆయన అన్నారు బి ఆర్ ఎస్ పార్టీ మోసపూరిత హామీలకు నమ్మి మళ్ళీ మోసం కావద్దని ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి అభివృద్ధి ఎలా ఉంటుందో స్వప్న గోవర్ధన్ రెడ్డి చేసి చూపిస్తారని వారు అన్నారు మేము మీకు ఉన్నాం ఎటువంటి పథకాలు అయినా ప్రజలకు అందరికీ అందేలా చూస్తామని మీరు భారీ మెజార్టీతో స్వప్న గోవర్ధన్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు సప్న గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ సమస్యలను వారి దృష్టికి తీసుకురావడం జరిగింది. ప్రజాసేవ కోసం గ్రామ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆమె అన్నారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజలను మోసం చేసిన పార్టీ బి ఆర్ ఎస్ పార్టీ అని ప్రజల వద్ద భూములని లాక్కున్నారని కొంతమంది సంతకాలు పెట్టలేమని పెట్టిన వారికి ఇప్పుడు వరకు ఎటువంటి న్యాయం జరగలేదని ఇకపై కాటా శీనన్న నీలం మదన్న రామలక్ష్మణుల మాకు అండగా ఉన్నారని మా రైతుల సమస్యను వెంటనే తీర్చాలని ఆయన తెలపడం జరిగింది అడుగడుగునా అభ్యర్థి స్వప్న గోవర్ధన్ రెడ్డిని ప్రజలు ఆశీర్వదిస్తున్నారు మీ ఆశీర్వాదం ఎల్లప్పుడూ మాకు ఉండాలని అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు ఆలోచించి ఓటు వేయాలని వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున యువత గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది

## రేవంత్ నా నోరు నొక్కేస్తున్నారు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పీసీసీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు, పార్టీ మారిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టమని చెప్పారని, కానీ ఇప్పుడు నేను ఓట్లతో కొడదామని చెబుతున్నానని కాంగ్రెస్ పార్టీ జగిత్యాల సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి అన్నారు. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసిన సంజయ్ కుమార్ ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వార్తలు వచ్చాయి. అయితే తాను అధికార పార్టీలో చేరలేదని, అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నానని వివరణ ఇచ్చారు. నాటి నుంచి జీవన్ రెడ్డి అలక బూనారు.జగిత్యాల మున్సిపల్ ఎన్నికల్లోనూ సంజయ్ వర్గానికి ముప్పై సీట్లు, తన వర్గానికి 20 సీట్లు మాత్రమే ఇచ్చారని జీవన్ రెడ్డి ఆరోపించారు. ఈ క్రమంలో జీవన్ రెడ్డి వర్గానికి చెందిన పలువురు నాయకులు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారు. వారి తరఫున ఆయన ప్రచారం నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తాను బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నానని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నిన్న చెప్పారని, అలాంటప్పుడు ఆయన అదే పార్టీలో ఉండాలని, కాంగ్రెస్‌లోకి ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే, ఆయన పార్టీని చక్కదిద్దుకోవాలి తప్ప తన పార్టీలో చిచ్చు పెట్టవద్దని సూచించారు. ఇన్నాళ్లు తాను పార్టీ జెండాను మోస్తే ఇప్పుడు వచ్చి ఆయన తన్నుకుపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పుడు నా గొంతు కోద్దామని చూస్తున్నారని, తన గొంతు కోయాలంటే తన కార్యకర్తలను దాటి రావాలని అన్నారు. జీవితం అయిపోయే ముందు తనకు దుఃఖం తెప్పించారని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే రేవంత్ రెడ్డి రాళ్లతో కొట్టమని చెప్పినప్పటికీ మనం ఓటు అనే ఆయుధంతో కొడదామని అన్నారు. చేయి గుర్తును తన్నుకుపోయారని అన్నారు.

## ఎన్నికల బరిలో అంబటి కూతురు

గుంటూరు

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఊహాగానాలకు ఎప్పుడూ కొదవ ఉండదు. వాస్తవంగా ఏమి జరుగుతున్నవి కాకుండా, జరగవచ్చన్న అంచనాలే చాలాసార్లు పెద్ద చర్చకు దారి తీస్తుంటాయి. తాజాగా అలాంటి ప్రచారమే ఒకటి రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. మాజీ మంత్రి అంబటి రాంబాబు కు సంబంధించిన ఘటనల తరువాత మొదలైన చర్చలు ఇప్పుడు ఆయన కుటుంబం వరకూ వెళ్లాయి. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అంబటి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించడం, ముఖ్యంగా ఆయన కుమార్తెలతో మాట్లాడిన తీరు ఈ ప్రచారానికి మరింత ఊతమిచ్చింది.గుంటూరు జిల్లా (లోని అంబటి ఇంటికి జగన్ వెళ్లిన సమయంలో ఆయన కుమార్తె మౌనిక మీడియా ముందు కనిపించడం, ఇంటిపై జరిగిన దాడులకు సంబంధించిన పత్రాలు, ఫోటోలను అందించడం రాజకీయంగా కొత్త చర్చకు తెరలేపింది. ప్రెస్‌మీట్‌లో కూడా ఆమె జగన్ పక్కనే నిలబడి సహకరించడం గమనార్హంగా మారింది. దీనితో వైసీపీ వర్గాల్లోనే కాకుండా సోషల్ మీడియాలో కూడా ఆమె పాత్రపై ఆసక్తికరమైన విశ్లేషణలు మొదలయ్యాయి.ఇదిలా ఉండగా, గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వైసీపీ భవిష్యత్ ప్రణాళికలపై ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటివరకు ఆ నియోజకవర్గం పార్టీకి అనుకూలంగా రాలేదు. వరుసగా మూడు ఎన్నికల్లో ఓటమి ఎదురవడంతో 2029 ఎన్నికలపై పార్టీ పెద్దలు ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ప్రచారం జరుగుతోంది. అంబటి రాంబాబును అక్కడ ఇంచార్జిగా నియమించడం, ఆయన రాజకీయ కార్యకలాపాలను ఆ ప్రాంతంలో పెంచడం ఈ ఆలోచనలకు బలం చేకూర్చింది.అయితే తాజా పరిణామాల నేపథ్యంలో మరో కొత్త ప్రచారం తెరపైకి వచ్చింది. పశ్చిమ నియోజకవర్గంలో టీడీపీ ఎమ్మెల్యే గల్లా మాధవి కి ధీటుగా ఈసారి మహిళా అభ్యర్థినే నిలబెట్టాలన్న ఆలోచన వైసీపీలో చర్చకు వస్తోందని అంటున్నారు. అంబటి ఇంటిపై దాడి ఘటన తరువాత, మౌనిక మీడియాతో మాట్లాడిన తీరు, జగన్ పరామర్శ సమయంలో ఆమె చూపిన ఆత్మవిశ్వాసం చూసిన తర్వాత ఆమెను

Printed, Published & Owned by V. SAI KRISHNAREDDY, Printed at SAI KRISHNA PRINTERS, Door No. 7-7-86/1, Near Collector Chowk, Adilabad (T.S) 504001 Published at H.No. 1-2-125/1, Pithruchaya Nilayam, Shanti Nagar, Adilabad-504001 (T.S) Editor: V. SAI KRISHNA REDDY, RNINO. TELTEL/2012/44706, CELL:7073352171, Email: akshararekhadaily@gmail.com